


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

కేంద్రం రూ.2 వేల నోట్లు రద్దు చేయడం శుభసూచకం. గతంలోనే రూ.2 వేలు. రూ.500 నోట్లు రద్దు చేయమని కోరా. దీనితో రాజకీయ నేతల అవినీతి తగ్గుతుంది. గతంలో డిజిటల్ కరెన్సీ రిపోర్ట్ నేనే ఇచ్చా.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# యువతకు ఉద్యోగ కల్పన బాధ్యత నాదే

## చంద్రబాబు హామీ



**మళ్ళీ నిరుద్యోగ భృతి ఇస్తా**
**జాబు రావాలంటే బాబు రావాలి అనే మాట నిరూపించుకుంటా**
**పెద్దనోటు రద్దు శుభసూచకం**
**8 సార్లు కరెంటు ఛార్జీలు పెంచారు**
**చైతన్యరథం పై ఎన్టీఆర్ చరిత్ర సృష్టించారు**
**అనకాపల్లి బహిరంగ సభలో చంద్రబాబు వెల్లడి**

యువతకు ఉద్యోగాలు ఇవ్వలేని ముఖ్యమంత్రి ఒక ముఖ్యమంత్రేనా? ఈ ముఖ్యమంత్రి వల్ల ఉద్యోగాలు వస్తాయని నమ్మకం మీకుందా? జాబు రావాలంటే బాబు రావాలి అనే మాట తప్పకుండా నిరూపించుకుంటా. యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది. మళ్లీ నిరుద్యోగ భృతి కూడా ఇస్తాను అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి అనకాపల్లి లో జరిగిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. అంతకు ముందు అనకాపల్లి లో నిర్వహించిన రోడ్ షో కు అపూర్వ స్పందన లభించింది. రోడ్ షో జరిగిన మార్గంలో ప్రజానీకం ఉప్పెనలా ముందుకు సాగారు. రహదారులన్నీ జనసమ్మర్ధంతో కిక్కిరిసి పోయాయి. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ VII లో

# ప్రాజెక్టులను కొనసాగించినందుకే వైఎస్ అంటే గౌరవం

## నారా లోకేష్ వెల్లడి



**జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు బాధితులే**
**న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం తెస్తాం**
**టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టులు**
**అన్నివర్గాల ప్రజలు స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు కల్పిస్తాం**
**తటస్థ ప్రముఖులతో ముఖాముఖిలో యువనేత లోకేష్**

దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారికి ఎందుకు నివాళులు అర్పించారు అని కొంతమంది నన్ను అడిగారు. నేను వైఎస్ గారు తీసుకున్న అన్ని నిర్ణయాలతో ఏకీభవించను. కానీ ఆయన ఏనాడూ రాష్ట్ర పరువు తీసేలా ప్రవర్తించలేదు. బాబు గారు తీసుకొచ్చిన ప్రాజెక్టులు అన్ని కొనసాగించారు. అందుకే ఆయనంటే గౌరవమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. నంద్యాల నియోజకవర్గం రాయపాడు క్యాంప్ సైట్ లో తటస్థ ప్రముఖులతో యువనేత ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్ రాష్ట్రం పరువు తీశాడు. దక్షిణ భారత దేశం బీహార్ గా మార్చేసాడు. ఆఖరికి మీడియా పై కూడా జగన్ అండ్ కో దాడులకు తెగబడుతున్నారు. న్యాయవాదులు, టీచర్లు, డాక్టర్లు, కాంట్రాక్టర్లు ఇలా అందరూ జగన్ బాధితులే. టీచర్లను మద్యం షాపుల ముందు నిలబెట్టి అవమానించారు. తటస్థులంతా III లో

# బుగ్గన ముఖ్య అనుచరుడు అంకిరెడ్డి టిడిపిలో చేరిక



ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ముఖ్య అనుచరుడు, వైసీపీ సీనియర్ నేత అంకిరెడ్డి ,ప్యాపిలి మాజీ సర్పంచ్, ఎంపీటీసీ గౌసియా బేగం దంపతులు వైసీపీ ని వీడి టీడీపీలోకి చేరారు. వైసీపీలో మొదటి నుంచి అంకిరెడ్డి దంపతులు క్రియాశీలకంగా ఉంటూ వస్తున్నారు.2014 లో ప్యాపిలి మేజర్ పంచాయితీ సర్పంచ్‌గా అంకిరెడ్డి III లో

**జగన్‌పై సినిమా తీయాల్సి వస్తే 'అవినీతి రత్న' అని పెట్టి తీస్తే బాగుంటుంది: పంచుమర్తి అనురాధ**

సంపాదకీయం పేజీలో..



అక్కడ కూడా పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని చెపుదాం సార్!

# పేద కులాలను పైకి తీసుకురావటమే నా లక్ష్యం

## చంద్రబాబు వెల్లడి



**పేదలను పైకి తీసుకురావటం నా బాధ్యత**
**టిడిపి హయాంలోనే బీసీలకు రాజకీయ ప్రాధాన్యత, ఆర్థిక స్వావలంబన**
**సైకిల్ గుర్తులో ముందు చక్రం సంక్షేమం, వెనుక చక్రం అభివృద్ధి**
**అభివృద్ధి ఫలాలు అందరికీ చేరాలి**
**టిడిపి, వైసీపీ కి వున్న తేడా ప్రజలు గమనించాలి**
**దాసరి సామాజిక వర్గీయులతో చంద్రబాబు ఆత్మీయ సమావేశం**

వెనుకబడ్డ కులాలు ఇది మాకు చేతకాదు అని అనుకోకుండా. ఇది మనవల్ల సాధ్యం అని మనసులో అనుకోవాలి. కులంలో పేదరికం ఎక్కడుంటే నేను అక్కడ ఉంటా. ఆ కులానికి అండగా ఉంటాను. పేద కులాలకు చేదోడు వాదోడుగా ఉండి ఆదుకుంటాను.అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఎస్ కోట నియోజకవర్గంలో శుక్రవారం దాసరి సామాజిక వర్గీయులతో జరిగిన సమావేశంలో చంద్రబాబు ప్రసంగించారు. పేదలను పైకి తెచ్చే బాధ్యత నాది. నాకు అందరూ సహకరించాలి అని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. జనాభాలో 50 శాతం వెనుకబడిన వర్గాలవారు ఉన్నారు. వెనుకబడిన వర్గాలవారికి భూములు లేవు. కులవృత్తులు, చేతివృత్తులపై ఆధారపడి బతుకుతున్నారు. అలాంటి వెనుకబడిన 134 వర్గాల ప్రజల జీవితాల్లో మార్పులు తెచ్చిన వ్యక్తి ఎన్టీ రామారావు. వెనుకబడిన వర్గాలకు తెలుగుదేశం పార్టీ గుర్తింపునిచ్చింది. వెనుకబడిన వారికి భుజం తట్టి ప్రోత్సహించింది. వెనుకబడిన వర్గాలవారిని రాజకీయ పరంగా పైకి తెచ్చాం. రాజకీయ ప్రాధాన్యత, IV లో

చైతన్యరథం

# బనగానపల్లెలో హెూరెత్తిన యువగళం పాదయాత్ర

- అడుగడుగునా యువనేతకు అపూర్వ స్వాగతం
- కార్యకర్తలు, అభిమానుల్లో ఉప్పొంగిన ఉత్సాహం

యువనేత నారా లోకేష్ చేపట్టిన 104వరోజు పాదయాత్రకు బనగానపల్లి నియోజకవర్గం జనం పోటెత్తారు. బనగానపల్లి నియోజకవర్గం టంగుటూరులో యువనేత చూసేందుకు జనం పెద్దఎత్తున తరలిరావడంతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి.



అడుగడుగున జనం యువనేతకు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులతో నీరాజనాలు పట్టగా, యువతీయువకులు కేరింతలు కొడుతూ బాణసంచా మోతలతో హెూరెత్తించారు. పాదయాత్రకు బయలుదేరేముందు రాయపాడు క్యాంప్ సైట్ తటస్థ ప్రముఖులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకున్నారు. లోకేష్ ని చూసేందుకు



మహిళలు, యువత, వృద్ధులు భారీగా రోడ్లపైకి తరలివచ్చారు. దారిపొడవునా వివిధ ప్రజలకు తమ సమస్యలను యువనేతకు చెప్పుకున్నారు. విద్యుత్ కోతలతో ఇబ్బంది పడుతున్నామని, నిత్యావసర సరుకుల ధరలు, పెరిగిన విద్యుత్ బిల్లుల కారణంగా బ్రతకడం కష్టంగా మారిందని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. జగన్ పాలనలో పన్నుల భారాన్ని, అసమర్ధ ప్రభుత్వ విధానాల గురించి ప్రజలకు వివరించారు. మరో



ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం మీ అందరి కష్టాలు తీరుస్తుందని భరోసా ఇచ్చి యువనేత ముందుకు సాగారు. పాదయాత్ర దారిలో రైతులు, వడ్డెర్లు, యాదవులు యువనేతను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. 104వరోజు యువనేత లోకేష్ 11 కి.మీ. పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1330.1 కి.మీ. పూర్తయింది. శనివారం బనగానపల్లె పట్టణంలో యువగళం పాదయాత్ర, బహిరంగసభ నిర్వహించనున్నారు.

**యువనేత పాదయాత్రలో వ్యక్తమైన సమస్యలు:**

**బీమా మిత్రలకు తీరని అన్యాయం చేశారు**

**-ఎమ్. స్రవంతి, కొలిమిగుండ్ల గ్రామం**

2007 నుండి మేము భీమా మిత్రగా చేస్తున్నా. 2014కు ముందు వరకు కూడా ఒక క్లెయిమ్ కు రూ.150 ఇచ్చారు. 2014లో చంద్రబాబు వచ్చిన తర్వాత ఒక క్లయిమ్ కి రూ.700 ఇచ్చేవారు. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మమ్మల్ని తొలగించింది. కర్నూలు జిల్లాలో నాతోపాటు మరో 114 మందిని కూడా తొలగించారు. సీఎం నివాసం దగ్గరికి వెళ్లి అడిగితే



నెత్తిన చేయి పెట్టి మిమ్మల్ని కొనసాగిస్తానని జగన్ హామీ ఇచ్చారు. కానీ మాట నిలబెట్టుకోలేదు. భీమా మిత్రలో ఎక్కువగా వితంతువులు ఉన్నారు. పొలం పనులకు కూడా వెళ్లలేని స్థితిలో ఉన్న వాళ్ల పరిస్థితి అయితే పూట గడవడం కూడా కష్టంగా ఉంది. కనీసం మాకు ప్రత్యామ్నాయం కూడా ఈ ప్రభుత్వం చూపించడం లేదు.(లోకేష్ ను టంగుటూరు గ్రామంలో కలిసి సమస్యను చెప్పింది)



**వైసీపీ నేతల వేధింపుల తట్టుకోలేక ఊరు వదిలెల్లిపోయాం**

**-ఎస్.సుందరయ్య, దళితుడు, ఆలవకొండ**

నాది నంద్యాల జిల్లా, సంజామల మండలం, ఆలవకొండ. 2019 ఎన్నికలకు ముందు మా గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పలువురికి రుణాలు వచ్చాయి. అనర్హత కారణంగా కొందరికి రాలేదు. కానీ దాన్ని మనసులో పెట్టుకుని వైసీపీ అధికారంలోకి వచ్చాక పార్టీ పెద్దల ప్రోత్సాహంతో నాపై దాడికి పాల్పడ్డారు. నేను కేసు పెట్టినా తీసుకోకుండా, నాపైనే ఎదురు కేసు పెట్టారు.



నాకు ఒక యేడాది అమ్మఒడి వచ్చింది..మా ప్రభుత్వంలో వచ్చిన అమ్మఒడి ఎందుకు తీసుకుంటున్నావు ర..అని అసభ్య పదజాలంతో దూషించారు. వారి వేధింపులు, బెదిరింపులు తట్టుకోలేక మా గ్రామం నుండి వెళ్లి ప్రస్తుతం బీతంచర్లలో 3 ఎకరాలు కౌలుకు తీసుకుని జీవనం సాగిస్తున్నా. ఈ ప్రభుత్వం వచ్చాక దళితులకు..దళితులకు మధ్య గొడవలు పెట్టి పబ్బం గడుపుకుంటున్నారు.



**పెరిగిన ధరలతో ఇబ్బందులు**

**-కె. తిమ్మన్న, కోవెలకుంట్ల.**

18 ఏళ్ల క్రితం పత్తికొండ నుండి కోవెలకుంట్ల కు వలస వచ్చా. జీవనాధారం కోసం ప్రస్తుతం చిరు వ్యాపారం చేసుకుంటున్నా. ఊరూరు ద్విచక్ర వాహనంపై తిరిగి అప్పడాలు, రకరకాల స్నాక్స్ అమ్ముతుంటాను. మా కుటుంబం మొత్తం దీనిపైనే ఆధారపడి జీవిస్తుంది. నలుగురం కష్టపడుతుంటే నెలకి ప్రస్తుతం రూ.15.000 మిగులుతున్నాయి. పిండిపదార్థాలు, వంటనూనె భారీగా పెరిగాయి. పెట్రోల్ ధరలు కూడా బాగా పెరిగాయి. దీంతో స్నాక్స్ ధరల పెంచడంతో అమ్మకాలు తగ్గాయి. నెలకు 4.000 ఇంటి వద్ద చెల్లించాలి. కుటుంబ పోషన కష్టంగా మారింది. నాకు ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. పెద్దబ్బాయి అగ్రికల్చర్ బీఎస్సీ చదివాడు. ఉద్యోగాలు లేక విత్తనాలకొట్టులో పనిచేస్తున్నాడు. చిన్నబ్బాయి డిగ్రీ చదివి ఖాళీగా ఉన్నాడు. నేను పనులు చేసుకోవాలన్నా అందుబాటులో లేవు. సామాన్యులు గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నారు.

**వడగళ్లు నాకు కడగండ్లు మిగిల్చాయి!**

**-భువనగిరి. రామకృష్ణుడు, గుళ్లగుర్తి గ్రామం, మిర్చి రైతు.**

ఈ కారులో నేను 2 ఎకరాల్లో మిర్చి పంట వేశాను. పంట చేతికొచ్చే సమయంలో వడగాళ్ల వాన వచ్చింది. పంట మొత్తం నేలరాలి దెబ్బ తిని పాడైపోయింది. 2ఎకరాలకు లక్ష పెట్టుబడి పెట్టాను. 20క్వింటాలు పంట రావాల్సింది కేవలం 6 క్వింటాల్లే వచ్చింది. 20 క్వింటాలు వస్తే నాకు రూ.2లక్షలు వచ్చేది. కేవలం రూ.90వేలే వచ్చింది. దీనివల్ల రూ.1.10లక్షలు నష్టం వచ్చింది. అధికారులు వచ్చి పంట బీమా వస్తుందని చెప్పారు. కానీ నేటికీ పట్టించుకున్నవారు లేరు.





చైతన్యరథం

# సత్యపాల్ కమిటీ సిఫార్సుల ఆధారంగా వడ్డెర్లకు న్యాయం చేస్తాం

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి వచ్చాక సత్యపాల్ కమిటీ సిఫార్సుల ఆధారంగా వడ్డెర్లకు న్యాయం చేస్తాం. వడ్డెర్లకు చంద్రన్న బీమా పథకాన్ని అమలుచేస్తామని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శు క్రవారం బనగానిపల్లి నియోజకవర్గం అప్పలాపురంలో వడ్డెర సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. ఏపీలో దాదాపు 40లక్షల మంది వడ్డెర కులస్తులు ఉన్నారు. గనులు, భవన నిర్మాణ రంగంలో కార్మికులుగా, ట్యాంకులు, బావులు, ఆనకట్టలు, రైల్వే వంతెనలు, వ్యవసాయ పనులు చేస్తూ జీవిస్తున్నారు. 1970వరకు వడ్డెరలు ఎస్టీలుగా ఉండేవారు. ఆ తర్వాత బీసీ-ఏ జాబితాలో చేర్చారు. అనంతరామన్ కమిషన్ వడ్డెర విద్యార్థులకు ఉచిత విద్యనందించాలని నివేదిక ఇస్తే దాన్ని ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఆర్థికంగా,



సామాజికంగా వెనుకబడిన వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలి. వడ్డెర విద్యార్థులకు ఉచిత విద్యనందించాలి. వడ్డెరలకు ప్రమాద బీమా కూడా లేదు. బీమా సౌకర్యం కల్పించాలి. 45ఏళ్లు దాటిన వడ్డెరలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వడ్డెర్లతోపాటు బిసిలకు తీరని ద్రోహం చేశారు. బిసిలకు చెందాల్సిన రూ.75.760 కోట్ల సబ్ ప్లాన్ నిధులను జగన్ ప్రభుత్వం దారిమళ్లించింది. గత ప్రభుత్వంలో అమలుచేసిన 100 సంక్షేమ పథకాలను జగన్ అధికారంలోకి వచ్చాక దారి మళ్లించారు. గత టిడిపి ప్రభుత్వంలో ఆదరణ పథకం కింద రూ.964 కోట్ల విలువైన పనిముట్లను 90శాతం సబ్సిడీపై బిసిలకు అందించాం. 2018లో మొట్టమొదటిగా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటుచేసి రూ.147 కోట్ల రూపాయలు కేటాయించాం. వైసిపి ఎటువంటి నిధులు ఇవ్వకుండా కార్పొరేషన్లను నిర్వీర్యం చేసింది అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

# గ్రామసీమలకు పూర్వవైభవం తెస్తాం

## నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి వచ్చాక గ్రామసీమలకు గత వైభవం తెస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శుక్రవారం బనగానిపల్లి నియోజకవర్గం టంగుటూరు గ్రామరైతులు యువనేత లోకేష ను కలిసిన తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో శనగపంట అధికంగా పండిస్తాం. కానీ గిట్టుబాటు ధర రావడం లేదు. గ్రామంలో సచివాలయాన్ని పూర్తిస్థాయిలో నిర్మించలేదు. హౌసింగ్ స్కీమ్ కింద ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదు. టీడీపీ పాలనలో మంజూరైన పెన్షన్లను వైసీపీ నాయకులు రద్దు చేశారు. రోడ్డు సమస్యపై అధికారులకు ఎన్ని అర్జీలు పెట్టినా ఫలితం లేదు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి అనివారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. వ్యవసాయంపై అవగాహన లేని ముఖ్యమంత్రి రైతాంగాన్ని నట్టేట ముంచారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3.500 కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేస్తానని చెప్పిన జగన్ నాలుగేళ్లుగా ముఖం చాటేశారు. 30లక్షల ఇళ్లు కడతానని డబ్బాలు కొట్టిన జగన్. నాలుగేళ్లలో 5ఇళ్లు మాత్రమే కట్టారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కుంటిసాకులతో 6లక్షల పెన్షన్లు తొలగించి తీరని అన్యాయం చేశారు. గత నాలుగేళ్లుగా గ్రామీణాభివృద్ధి పూర్తిగా పడకేసింది. రోడ్లపై తట్టమట్టి పోసే దిక్కులేదు. పెట్టుబడులను తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. ఇళ్లులేని పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మించే బాధ్యత రాబోయే టిడిపి ప్రభుత్వం తీసుకుంటుంది అని లోకేష్ హామీ ఇచ్చారు.





# దామాషా ప్రకారం యాదవ కార్పొరేషన్ కు నిధులు

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి వచ్చాక దామాషా పద్ధతిన యాదవ కార్పొరేషన్ కు నిధులు కేటాయించి బలోపేతం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శుక్రవారం బనగానపల్లె నియోజకవర్గం కైప గ్రామంలో అఖిల భారత యాదవ మహాసంఘం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. యాదవులకు జనాభా దామాషా ప్రకారం జిల్లాకు ఒక ఎమ్మెల్యే సీటు, రాష్ట్ర వ్యాప్తంగా 5 ఎంపీ సీట్లు ఇవ్వాలి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో యాదవులకు ఎమ్మెల్యే, ఎంపీ, జెడ్పీ ఛైర్మన్ వంటి పదవులకు అవకాశం కల్పించాలి. ప్రతి నియోజకవర్గంలో యాదవ కమ్యూనిటీ హాళ్లు నిర్మించాలి. యాదవ కార్పొరేషన్ కు రూ.1000 కోట్లు కేటాయించి ఆర్థిక తోడ్పాటునందించాలి. పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రతి యాదవ కుటుంబానికి రూ.5లక్షల సబ్సిడీ లోన్ ఇవ్వాలి. టీటీడీ బోర్డు సభ్యుల్లో యాదవులకు ఒకరిని స్థానం కల్పించాలి. గొర్రెలు, పశువులకు బీమా వర్తింపజేయాలి. గొర్రెల కాపరులకు రూ.10లక్షలు బీమా ఏర్పాటు చేయాలి. నామినేటెడ్ పదవుల్లో యాదవులకు సముచిత స్థానం కల్పించాలి. యాదవులకు 50శాతం సబ్సిడీపై వాహనాలు మంజూరు చేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ 10శాతం తగ్గించడం ద్వారా బిసిలకు 16.800 పదవులు దక్కకుండా చేసిన బిసిల ద్రోహి జగన్ రెడ్డి. జగన్ అధికారంలో వచ్చాక బీసీ కార్పొరేషన్లకు విధులు, నిధులు లేకుండా నిర్వీర్యం చేశాడు. బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యాన్ని తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది. యాదవులు ఆవులు, గొర్రెలు, ఆవులమేపుకునేందుకు ఖాళీగా ఉన్న బంజర్లు కేటాయిస్తాం. గొర్రెలు, ఆవులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.



# ప్రాజెక్టులను కొనసాగించినందుకే వైఎస్ అంటే గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

ఒక సారి ఆలోచించాలి. ఒక్క ఫాక్స్ కాన్ సంస్థను ఏపికి తీసుకురావడానికి నేను ఎంతో కష్టపడ్డాను. ఇప్పుడు ఆ కంపెనీ ని తెలంగాణ కు తరిమేశాడు జగన్. దీని వలన లక్ష మంది ఏపి యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారు. 2014 లో ఉమ్మడి కర్నూలు జిల్లా లో ముగ్గురు ఎమ్మెల్యేలను మాత్రమే గెలిపించినా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. 2019 కర్నూలు ని క్లీన్ స్వీప్ చేసిన వైసిపి కర్నూలుకు ఏం చేసిందో ఆలోచించాలని కోరారు. 2024 లో టిడిపి కి 14 సీట్లు ఇవ్వండి కర్నూలు ని నంబర్ 1 చేసి చూపిస్తాం. కర్నూలు లో హై కోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చాం. దానికి కట్టుబడి ఉన్నాం. జగన్ లా దొంగ హామీలు ఇచ్చి మోసం చెయ్యం. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో హాస్టల్ ఛార్జీలు పెంచడం దారుణం. వైద్య విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం మందులు, దూది లేని పరిస్థితి జగన్ పాలన లో వచ్చింది. కనీస మౌలిక వసతులు లేవు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు కల్పిస్తాం. అవసరమైన డాక్టర్లు, మందులు ఏర్పాటు చేస్తాం. కోర్టుల్లో కనీస మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. టిడిపి హయాంలో కొత్త భవనాల నిర్మాణం కోసం పనులు ప్రారంభించాం. వాటిని వైసిపి ప్రభుత్వం ఆపేసింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయ వ్యవస్థ కు అధిక నిధులు కేటాయించి మౌలిక వసతులు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తాం. న్యాయవాదులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం. న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామని తెలిపారు.

### మెగా డిఎస్సీ హామీ ఏమైంది జగన్?

ఎన్నికల ముందు మెగా డిఎస్సీ అన్న జగన్ ఆ హామీ మర్చిపోయాడని లోకేష్ విమర్శించారు. లక్షలు ఖర్చు చేసి ట్రైనింగ్ తీసుకొని నోటిఫికేషన్ రాక ఇబ్బంది పడుతున్న ఎంతో మంది యువకులు ఉన్నారు. టిడిపి హయాంలో డిఎస్సీ క్రమం తప్పకుండా నిర్వహించాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు, స్వయం ఉపాధి ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తాం. రాయలసీమ ను మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా మార్చాలని టిడిపి ప్రణాళిక సిద్ధం చేసింది. ఆటో మొబైల్, ఎలక్ట్రానిక్స్, కంపెనీలు పెద్ద ఎత్తున ఏపికి తెచ్చింది చంద్రబాబు గారు. మ్యానుఫ్యాక్చరింగ్ ని ప్రోత్సహిస్తేనే ఇంజనీరింగ్ లో ఉన్న ఇతర ఎలక్ట్రికల్, మెకానికల్ కోర్సులు చేసిన వారికి మంచి అవకాశాలు వస్తాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పింక్ కాలర్ జాబ్స్ మహిళలకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.



### జర్నలిస్టులను కూడా వేధిస్తున్న జగన్ ప్రభుత్వం

జర్నలిస్టులను కూడా ప్రభుత్వం అనేక విధాలుగా వేధిస్తుంది. 2430 జీఓ తెచ్చి జర్నలిస్టులను ఇబ్బంది పెడుతున్నారు జగన్ అని లోకేష్ ఆరోపించారు. జర్నలిస్టులపై వేదింపులు, అరెస్టులు చేస్తున్నారు. జగన్ తెచ్చిన 2430 జీఓ రద్దు చేస్తాం. ఇళ్ళ గురించి అడిగితే సజ్జల జర్నలిస్టుల పై దాడి చేశారు. ఆఖరికి అక్రిడేషన్ కార్డులు కూడా రద్దు చేశాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రిడేషన్, టిడ్కో ఇళ్లు ఇస్తాం. యూట్యూబ్ ఛానెల్స్ కూడా చాలా పాపులర్ అయ్యాయి. వాటికి కొన్ని నిబంధనలు, షరతులు పెట్టి వారికి కూడా అక్రిడేషన్ సౌకర్యం కల్పిస్తాం. ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు ఒక ఈ మెయిల్ పెడితే అప్పటికప్పుడే నేను పరిష్కరించి న్యాయం చేశాను. పాలిచ్చే ఆవుని వద్దనుకొని తన్నే దున్నపోతు ని తెచ్చుకున్నారు. మీ సేవ నడుపుతున్న వారికి వైసిపి ప్రభుత్వం అన్యాయం చేసింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సేవ ని పటిష్ట పరుస్తాం. ప్రభుత్వ సేవలు అన్ని మీసేవ ద్వారా అందిస్తామని చెప్పారు.పేదరికం లేని రాష్ట్రం టిడిపి విధానం. పేదలు ఎప్పటికీ పేదలుగా ఉండాలి అనేది జగన్ విధానం. జగన్ ది ఫ్యాక్షన్ మనస్తత్వం. ప్రైవేట్ టీచర్ల ను కూడా ఆదుకుంటాం. కోవిడ్ సమయంలో వైసిపి ప్రభుత్వం ప్రైవేట్ టీచర్లను ఆదుకోలేదు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కూడా అందిస్తాం. టిడిపి హయాంలో 5300 కోట్లు ఎన్టీఆర్ వైద్య సేవ కోసం ఖర్చు చేసాం. ఇప్పుడు ఆరోగ్యశ్రీకి నిధులు ఇవ్వకపోవడం వలన ఆసుపత్రులు సేవలు నిలిపివేస్తామని అంటున్నారు. రోగులు ఇబ్బంది పడుతున్నారు. జే బ్రాండ్లు అమ్ముకోవడానికి బెల్లం వ్యాపారస్తులను వేధిస్తున్నారు. ఆర్యవైశ్యులు కూడా జగన్ బాధితులే. చిరు వ్యాపారులకు జగన్ బీర బాదుడు. బోర్డు పన్ను, చెత్త పన్ను, పెరిగిన విద్యుత్ ధరలతో వ్యాపారాలు చేసుకోలేని పరిస్థితి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నులు తగ్గించి ఆర్యవైశ్యులు ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకునే వాతావరణం ఏర్పాటు చేస్తాం. పోలీసులు కూడా జగన్ బాధితులే. జిపిఎఫ్ డబ్బులు కూడా కొట్టేశాడు. సరెండర్లు, మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. ప్రభుత్వ ఉద్యోగస్తులను కూడా కొత్త ఆర్డర్స్ ఇచ్చి 18 రకాల వ్యక్తిగత వివరాలు సేకరించి ప్రభుత్వం వేధిస్తోంది. టిడిపి అధికారులు వచ్చాక అన్నివర్గాల ప్రజలు స్వేచ్ఛగా జీవనం సాగించే పరిస్థితులు కల్పిస్తామని వెల్లడించారు.

### తటస్థుల సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలు:

తటస్థుల సమావేశంలో మెడికో కార్తీక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, హాస్టల్స్ లో వైద్య విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నాం. 6 వేల ఉన్న హాస్టల్ ఛార్జీలు ఇప్పుడు 24 వేలకు పెంచేశారు. కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నాం. రోగులకు కూడా సరైన వైద్యం అందించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. న్యాయవాదులు మాట్లాడుతూ...కోర్టుల్లో కనీస మౌలిక వసతులు కూడా లేక ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. నిరుద్యోగి సురేష్ మాట్లాడుతూ... టీచర్ పోస్టులు, డిఎస్సీ నోటిఫికేషన్ రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. సురేష్ మాట్లాడుతూ... ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్ చదివిన వారు అవకాశాలు లేక ఇబ్బంది పడుతున్నారు. టిడిపి అధికారంలోకి వస్తే మాకు భరోసా కల్పించాలని కోరారు. జర్నలిస్టులు మాట్లాడుతూ... ప్రభుత్వం జర్నలిస్టులను వేధిస్తోంది, కొత్త జీఓ లు తెచ్చి జర్నలిస్టుల పై కేసులు పెడుతున్నారు. అక్రిడేషన్ లు కూడా ఇవ్వడం లేదన్నారు. కళ్యాణ్ మాట్లాడుతూ... మీ సేవ కేంద్రాలకు పని లేక ఇబ్బంది పడుతున్నాం. 11 వేల కుటుంబాలు ఈ వ్యవస్థ పై ఆధారపడ్డారని చెప్పారు. ముంతాజ్ మాట్లాడుతూ... ప్రైవేట్ టీచర్ల కు కూడా ప్రభుత్వం సహకారం అవసరమని అన్నారు. ఆర్యవైశ్యులు మాట్లాడుతూ... వ్యాపారాలు చేసుకోవడానికి వైసిపి పాలనలో ఇబ్బందులు పడుతున్నాం. దాడులు చేస్తున్నారు. బెల్లం వ్యాపారస్తులను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

# బుగ్గన ముఖ్య అనుచరుడు అంకిరెడ్డి టిడిపిలో చేరిక

(మొదటి పేజీ తరువాయి)

సతీమణి గౌసియా బేగం గెలిచారు.ప్రస్తుతం ఆమె ప్యాపిలి 2 ఎంపీటీసీ గా కూడా కొనసాగుతున్నారు.వైసీపీ కోసం కష్టపడితే తమకు తీవ్ర అన్యాయం జరగటంతోనే టీడీపీ లోకి చేరినట్లు వారు తెలిపారు.లిడోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి గారిలి ఆధ్వర్యంలో అంకిరెడ్డి దంపతులతో పాటు దాదాపు 300 కుటుంబాలు శుక్రవారం బనగానపల్లె లో కొనసాగుతున్న యువగళం పాదయాత్ర లో లినారా లోకేష్ గారిలి సమక్షంలో కండువా కప్పుకొని టీడీపీలో చేరారు.ఈ సందర్భంగా జాతీయ తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మాట్లాడుతూ....తెలుగుదేశంపార్టీలో కృష్ణపడిన పని చేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని, వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు, రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా, యువత భవిషత్తు బాగుండాలన్నా మన నాయకుడు నారా చంద్రబాబునాయుడు గారిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు. టిడిపిలో చేరిన వారిలో గడ్డం నవీన్,13 వ వార్డ్ మెంబర్ ఖాజా వలి, బోయ మెట్ట వెంకటేష్,లక్ష్మీ రంగారెడ్డి,కోటప్ప,మంగలి శ్రీరాములు, గండికోట ఓబులేసు,కమతం బాలిరెడ్డి, బెస్త మల్లికార్జున,కాటినేని సత్యం,దిమ్మగుడి పుల్లారెడ్డి, ఆదిరెడ్డి, తిమ్మారెడ్డి, చిరంజీవి,తిరుమల రెడ్డి,పుట్టా సుంకప్ప ఓబులపతి,శ్రీను,శ్రీను మెరపకాయల, భాస్కర్,ఖాజా బ్రదర్స్,సాంబశివుడు,వెంకటరాముడు లతో మొత్తం



300 కుటుంబాలు టీడీపీలో చేరాయి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరావు యాదవ్, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, డోన్ నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పేద కులాలను పైకి తీసుకురావటమే నా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



ఆర్థిక స్వాలంబన కల్పించాం అని వివరించారు. బీసీలలో నాయకత్వాన్ని పెంచే ఉద్దేశంతో స్థానిక సంస్థల్లో మొదట 24 శాతం రిజర్వేషన్లు పెట్టడం జరిగింది. నేనొచ్చాక 34 శాతానికి పెంచాను. వార్డు మెంబర్ మొదలుకొని మున్సిపల్ ఛైర్మన్, కార్పొరేషన్ మేయర్ వరకు లక్షలాదిమంది రాజకీయంగా ఎదిగారు. వారే మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా ఎదిగారు. జగన్ అధికారంలోకి వచ్చి 34 శాతం రిజర్వేషన్ ని 24 శాతానికి తగ్గించాడ అని విమర్శించారు. ఆరోజుల్లో చేతివృత్తులకు, కుల వృత్తులకు వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం. 330 రకాల ఆధునిక పనిముట్లను 90 శాతం సబ్సిడీతో అందించాం. కుల వృత్తులవారి ఆదాయం పెంచడానికి దోహదం చేశామని చెప్పారు. దాసరి కులస్థులు, సంచార జాతులవారు తమని తాము తక్కువగా అంచనా వేసుకోవద్దు. దాసరి కులం అంటే వెంకటేశ్వర స్వామి ఆలయంలో దీపం పెట్టే కులం దాసరి కులం అని ప్రశంసించారు. ఒకప్పుడు సంక్షేమం గురించి ప్రభుత్వాలు పట్టించుకునేవి కావు. వారిని ఓటు బ్యాంకుగానే చూశారు. ఎన్టీరామారావు గమనించి రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని తెచ్చారు.ఆహార భద్రతకు నాంది పలికిన వ్యక్తి ఎన్టీరామారావు అని చంద్రబాబు చెప్పారు. 1991 వరకు భారతదేశం పేద దేశం. ఆ తర్వాత ఆర్థిక సంస్కరణల వల్ల ప్రజలకు సంపద వచ్చింది. ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది. నేడు వాడుతున్న సెల్ ఫోన్లు సంస్కరణల ఫలితంగానే వచ్చాయి. ప్రభుత్వం, ప్రైవేటు వ్యక్తుల పార్టనర్ షిప్ తో ప్రతి పేదవాడిని ధనికుణ్ణి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడతాను. పేదవాడిని ధనికుణ్ణి చేసి చూపెడతాను అని వెల్లడించారు. నేను చూపిన చొరవ వల్ల హైదరాబాద్ మహానగరమైంది. అక్కడ అందరూ సంపన్నులయ్యారు. అభివృద్ధే తెలుగుదేశం పార్టీ విశిష్టత. ఇక్కడ మనం తెచ్చిన ట్రైబల్ యూనివర్సిటీ పోయింది. పతంజలి పారిపోయింది. పోలవరాన్ని గోదావరిలో ముంచేశాడు అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. టీడీపీకి, వైసీపీకి ఉన్న తేడాను ప్రజలు గమనించాలి. నాయకుడికి దూరదృష్టి ఉండాలి. జగన్ కు అదిలేదు. నాయకుడనేవాడు అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా చూడాలి అన్నారు. సమాజం కోసం జన్మభూమి పిలుస్తోందని పిలుపునిచ్చాను. ఎన్ ఆర్ ఐలు స్కూల్ బిల్డింగులు, కమ్యునిటీ బిల్డింగులు, రోడ్లు వేయడం, చెరువులు తవ్వడం చేశారు అని చెప్పారు. టీడీపీ సింబల్ సైకిల్ లోని ముందు చక్రం సంక్షేమం, వెనక చక్రం అభివృద్ధి అని చంద్రబాబు పేర్కొన్నారు. సమాజంలోని నిరుపేదలను ప్రభుత్వం గుర్తించి వారిపై ఫోకస్ పెట్టడం ప్రభుత్వ విధి. పేదవాడికి అండగా సామాజిక బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది. నేను 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉండడానికి కారణం ప్రజలే. ప్రజలు లేకపోతే నేను ఈ స్థానంలో ఉండేవాడిని కాదు అని చంద్రబాబు చెప్పారు. ఎస్ కోట నియోజకవర్గాన్ని బాగా అభివృద్ధి చేస్తే ఆ అభివృద్ధి ఫలాలు అందరికీ వస్తాయి. పెందుర్తి నుంచి అరకు వరకు నాలుగు లైన్ల రోడ్డు కావాలని నేను ప్రపోజల్ పెట్టాను. కొత్తవలసలో 550 ఎకరాల భూమి ఇచ్చి, ట్రైబల్ యూనివర్సిటీ ప్రారంభించాం. అది పూర్తయితే పిల్లలందరూ ఇక్కడ చదువుకోవడానికి అవకాశం ఉంటుంది అని చెప్పారు. రూ.250 కోట్లతో మొదటి విడతగా వ్యవసాయ ఆధార పరిశ్రమలు పెట్టడానికి కొందరు పారిశ్రామికవేత్తలు వచ్చారు. అది ఇంప్లిమెంట్ అయితే ఇక్కడే పంట పండించవచ్చు. భూముల ధరలు పెరుగుతాయి. శృంగవరపుకోట ఒక విహార కేంద్రంగా ఏర్పాటయ్యేందుకు అవకాశం ఉండేదన్నారు. ఈ ప్రాంతంలో 20 వేల కోటుంబాలు దాసరులవే ఉన్నాయి. దాసరులపై దృష్టి పెట్టి ఆర్థిక సహాయం అందిస్తే, మీ పిల్లల్ని చదివిస్తే అందరికంటే ముందు మీరుండడానికి అవకాశం ఉంది. అన్ని ఆగిపోయాయి. అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలోని జిందాల్ కంపెనీ కూడా ఇక్కడి నుంచి తరలి వెళ్లిపోయింది. ఈ ప్రాంతంలోని షుగర్ ఫ్యాక్టరీని కూడా జగన్ పోగొట్టాడు. ఈ ప్రాంతంలోని యువత నిరాశ, నిస్పృహతో కొట్టుమిట్టాడుతున్నారని చెప్పారు. పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ కు వచ్చి పెట్టుబడులు పెట్టాలంటే భయపడుతున్నారు. 30 ఏళ్లకు ముందు ప్రారంభించిన ఒక ఇండస్ట్రీ, ఒక పోర్టును ఈ ముఖ్యమంత్రి సెటిల్ మెంట్ లో రాయించుకుంటున్నాడు అని ఆరోపించారు. శృంగవరపుకోటకు మంచిరోజులు రానున్నాయి. దాసరి కులస్థులకు న్యాయం చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది అని చంద్రబాబు వెల్లడించారు.





గత తెలుగుదేశం ప్రభుత్వంపై తప్పుడు కథనాలు రాస్తున్న సాక్షి పత్రికను తగలబెడుతున్న తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఎమ్మెస్ రాజు, పిల్లి మాణిక్యరావు, అఖిల్, సుశీల్ రావు, దయారత్నం, ఆనంద్, సాపాటి రత్నం తదితర ఎస్సీ సెల్ నాయకులు







# ప్రపంచవ్యాప్తంగా మెరుగైన రిజల్ట్ చూపించిన సీబిఐ, అవినాష్ అరెస్టులో భంగపడుతోంది : వర్ల రామయ్య

ప్రపంచవ్యాప్తంగా మెరుగైన రిజల్ట్ చూపించిన సీబిఐ, నేడు అవినాష్ అరెస్టులో భంగపడుతోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ వైఎస్ వివేకానంద‑ ఒడ్డి హత్య కేసు అనేక మలుపులు తిరుగుతోంది. ఇదొక పెద్ద క్రైం హిస్టరీగా మారింది. స్కాట్ ల్యాండ్ మేగజైన్ లో లిఖించబడేంత వింత మలుపులు తిరుగుతోంది. సీబీఐ పట్ల అవినాష్ రెడ్డి ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లు ఎందుకుందని ప్రశ్నించారు. సీబిఐతో అవినాష్ రెడ్డి దోబూచులాడుతున్నాడు. అవినాష్ రెడ్డికి ఎవరి వల్ల అంత శక్తి వచ్చిందో అందరికీ తెలుసు. అవినాష్ అరెస్టు విషయంలో సీబిఐ తన ప్రాబల్యాన్ని, గౌరవాన్ని, ఔచిత్యాన్ని పోగొట్టుకుంటోంది. మెటీరియల్ ఎవిడెన్స్ ను ప్రధమంగా వాడి ఇన్వెస్టిగేషన్ లో ప్రపంచవ్యాప్తంగా మెరుగైన రిజల్ట్ చూపించిన సీబిఐ, నేడు అవినాష్ అరెస్టులో భంగపడుతోంది. గతంలో ఎంపీలతో చెడుగుడు ఆడుకున్న సీబిఐ నేడు జగన్ తమ్ముడు ఎంపి అవినాష్ సీబీఐని చెడుగుడు ఆడుకుంటున్నాడు. అవినాష్ రెడ్డిని అరెస్టు చేయడానికి సీబిఐ ఇంకా ఉదాసీనత ఎందుకో? సీబీఐని ఎగతాళి చేసిన అవినాష్ తీరును అంద రూ ప్రత్యక్షంగా చూశారు. సునీల్ కుమార్ సీబిడీలా, నేడు సీబిఐ కూడా తయారైం దా అనే అనుమానం రాష్ట్ర ప్రజలకు కలుగుతోంది. లోకల్ పోలీసులను చూసి సీబిఐ భయపడే పరిస్థితికి వచ్చింది. అడిషనల్ ఎస్పీ రామ్ సింగ్ ని అరెస్టు చేయాలని లోకల్ పోలీస్ సిద్ధమైంది. పులివెందులలో సీబీఐవాళ్ల కార్లు నడపడానికి డ్రైవర్లు, గదులు శుభ్రం చేయడానికి సిబ్బంది దొరకకుండా అవినాష్ రెడ్డి టీం కట్టడి చేసింది. దీంతో వారు హైదరాబాద్ నుండి తెచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. చట్టాలను, వ్యవస్థలను గౌరవించాల్సిన ఎంపీ, సీబీఐని ఇంత చిన్నచూపు చూడడం వెనుక ఉన్న అదృశ్యశక్తి ఎవరు? ఎంపీ అవినాష్ రెడ్డి సీబీఐకి మరో దావూద్ ఇబ్రహీం లా మారాడు. గతంలో ఛార్లెస్ శోభరాజ్ ను అరెస్టు చేయడానికి పోలీసులు పడ్డ ఇబ్బందులు. నేడు సీబిఐ కూడా అవినాష్ ను అరెస్టు చేయడానికి పడుతోంది. సీబీఐ వద్ద ఎంపీకున్న వెసలుబాటు సామాన్యులకు లేదా? ఎంపీకి ఒక న్యాయం.. సామాన్యుడికి ఒక న్యాయమా? ప్రపంచ వ్యాప్తంగా మంచి పేరు ప్రఖ్యాతులు కలిగిన సీబీఐ. నేడు జగన్, అవినాష్ రెడ్డి చేతుల్లో చిక్కి ప్రాధాన్యత కోల్పోయింది. అవినాష్ రెడ్డిలాంటివారు, బాబాయ్ ని చంపగలరు, దాడి చేయగలరు, కాలరెత్తుకొని యదేచ్ఛగా తిరగగలరు. సామాన్యుడికి రాష్ట్రంలో సరైన రక్షణ లేదు. ఎర్రగొండపాలెంలో ఒక రాయి విసిరితే హత్యాయత్నం కేసు పెట్టారు. ముందు ప్రణాళిక ప్రకారం పాత్రికేయులను కొట్టాలని, చంపాలని చేసిన హత్యా ప్రయత్నం తప్పితే మరొకటి కాదు. ఎంత ధైర్యం? రేపు ఎవరి కాన్వాయ్ ని అయినా అడ్డుకోగలరు. ఏదైనా చేయగలరు. ఎవరైనా గట్టిగా మాట్లాడితే వీరిని వేసయ్యండిరా అని కూడా అనవచ్చు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు. ఉందని చెప్పే ధైర్యం ఎవరికీ లేదు. అవినాష్ తాడేపల్లిలో ఉన్నాడు. చెక్ పోస్టు వద్ద ఉన్నాడు అని చూపించలేక టీవీవాళ్లు కూడా ఇబ్బంది పడుతున్నారు. నేనొక పార్లమెంట్ మెంబర్ ని. నేను వస్తాను. అరెస్టు అవుతాను. న్యాయం అక్కడే తేలుతుంది అని అవినాష్ చెప్పాల్సివుంది. అలా అనకుండా దోబూచులాడమేంటి? ఎంపి అవినాష్ రెడ్డి బాధ్యత గల ఎంపీ నో, వీధి రౌడీనో అర్థంకావడంలేదు. అర్థం కావడంలేదు. హెూం మంత్రిని అడిగితే నాకేం తెలుసు అంటారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు. అసలు రాష్ట్రంలో పోలీసు శాఖ ఉందా అనే అనుమానం కలుగుతోంది. ఎంపి అవినాష్ రెడ్డి ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. జగన్ ఏరోజైనా శాంతి భద్రతలపై సమీక్ష పెట్టాడా? డిఎస్పీ, ఐజీ, డీఐజీలను పిలిచి ఏనాడైనా సమీక్షించారా? ఇదొక అడ్మినిస్ట్రేషనా? అని ప్రజలు అంటున్నారు. ఎంపి అవినాష్ రెడ్డి ఈరోజు ప్రెస్ పై దాడి చేస్తే హత్యాయత్నం కేసు పెట్టరా? సమాజ నిర్మాణం లో నాలుగు స్తంభాల్లో ఒకటైన ప్రెస్ ను వెంటాడి వేధించడం సబబా? 2019 మే 31వ తేది విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జగన్ ముఖ్యమంత్రిగా చేసిన ప్రమాణానికి కట్టుబడి లేడు. సీబీఐ దర్యాప్తు ఇంకా పూర్తికాలేదు.. కుట్రను ఛేదించాలి.. అసలు హంతకులను అరెస్టు చేయాలి. మేనిఫెస్టో మీటింగ్



లో "మై అంకుల్ ఈజ్ నో మోర్" అనగానే అన్నీ సర్దుకొని పోతారా? ఎలా జరిగింది అని అడగరా? ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు టీడీపీలో ఉన్నప్పుడు హుందాగా ఉండేవారు. ఎందుకిప్పుడిలా తయారయ్యాడో ఆయనే చెప్పాలి. అజయ్ కల్లం, ఉమ్మారెడ్డిల ఆధ్వర్యంలో తెల్లవారుజామున జగన్ నిర్వహించిన మేనిఫెస్టో మీటింగ్ ఈ హత్య కేసులో ఎలిబీగా చూపించడానికే. అవినాష్ రెడ్డి సీబీఐని ముప్పుతిప్పలు పెట్టిన తీరు. కేంద్ర ప్రభుత్వంపై దాడి చేసినట్లే. ఇప్పటికైనా ఇంతవరకు సీబీఐ జరిపిన ఇన్వెస్టిగేషన్ ను కేంద్రం సమీక్షించాలి. సమాజంలో నివసించడానికి భయమేస్తోంది. నేడు సీబీఐతో చెడుగుడు ఆడుకున్నవారు రేపు ఏదైనా చేయగలరు. ఎప్పుడూ మీటింగ్ పెట్టని వ్యక్తి ఆరోజు ఎలిబి కోసం మీటింగ్ పెట్టాడు. సీబిఐ చేయాల్సిన రీతిలో ఈ కేసు ను ఇన్వెస్టిగేషన్ చేయడంలేదు. తగిన సూచనలు కేంద్రం సీబీఐకి ఇవ్వాల్సిన అవసరముందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు.

# యువగళం పాదయాత్రకు అపూర్వ స్పందన : భూమా బ్రహ్మానందరెడ్డి

నంద్యాలలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని, ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి లోకేష్ పాదయాత్రకు బ్రహ్మరథం పట్టి విజయవంతం చేయడం సంతోషాన్ని కలిగించిందని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి హర్షం చేశారు. శుక్రవారం యువగళం క్యాంప్ సైట్ నుంచి మీడియాతో మాట్లాడిన ఆయన... నంద్యాలలో లోకేష్ పాదయాత్రకు లభించిన ప్రజా స్పందనను చూసిన వైసీపీ నేతలకు నోట మాట పడిపోయిందని, నంద్యాల సండే ఎమ్మెల్యేగా గుర్తింపు పొందిన శిల్పా రవి మీడియా ముందుకు వచ్చి అవాకులు చవాకులు పేలుతూ ఒళ్లు మరిచి నోటికొచ్చినట్లు మాట్లాడటం దారుణమన్నారు. నంద్యాల అభివృద్ధి కి సండే ఎమ్మెల్యే ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలో టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించకుండా మోసం చేయడంతో పాటు, అమృత్ స్కీమ్‌లో సండే ఎమ్మెల్యే భారీ అవినీతికి పాల్పడ్డారని ఫలితంగా ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్నారని అన్నారు. టిడ్కో గృహాలపై బహిరంగ చర్చకు రావాలని లోకేష్ విసిరిన సవాల్ కు శిల్పా రవి సమాధనం చెప్పే దమ్ముందా? అని భూమా బ్రహ్మానందరెడ్డి నిలదీశారు. శిల్పా రవి ఎమ్మెల్యే అయ్యేకనే లా అండ్ అర్డర్ అదుపు తప్పింది. శిల్పా రవి అధికారంలోకి వచ్చాకే నంద్యాలలో ఫ్యాక్షన్ గొడవలు పెరిగాయని, కాపు సామాజిక వర్గానికి చెందిన కానిస్టేబుల్ ను దారుణంగా హత్య చేసిన ఘటనలో శిల్పారవి హస్తం ఉందన్నారు. దోషుల్ని కాపాడుతున్న విషయం ప్రజలందరికి తెలుసునని, అబ్దుల్ సలాం కుంటుంబం ఆత్మహత్య చేసుకుంటే ఇంత వరకు ఆ కుటుంబానికి న్యాయం చేయలేదన్నారు. అబ్దుల్ సలాం కేసులో అసలు దోషుల్ని ప్రభుత్వం ఎందకు వదిలేస్తుందో అర్థం కావడంలేదని, దోషుల్ని శిక్షించే వంతవరకు టీడీపీ పోరాటం చేస్తునే ఉంటుందన్నారు. నంద్యాలలో లా అండ్ అర్డర్ అదుపు తప్పిందని, రౌడీ గ్యాంగ్ లను శిల్పా రవి పెంచి పోషిస్తుంది నిజం కాదా? నంద్యాల పట్టణంలో నాలుగేళ్లగా ఏటువంటి అభివృద్ధి జరగడం లేదని సొంత పార్టీ కౌన్సిలర్లే ఆందోళన చేస్తుంటే వారికి సమాధనం చెప్పుకోలేని చేతగాని దద్దమ్మ శిల్పా రవి అని అన్నారు. గడపగడపుకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు వైసీపీ ఎమ్మెల్యేను నిలదీస్తుంటే తప్పించుకుని తిరుగుతున్న మీరా మాపై విమర్శలు చేసేదని భూమా బ్రహ్మారెడ్డి ధ్వజమెత్తారు. నంద్యాలలో ఇసుక మాఫియా రెచ్చిపోతుందని, అడ్డుకున్న అధికారుల్ని సైతం లెక్కచేయక ఇష్టానుసారం వైసీపీ నాయకులు దోచుకుంటున్నారు. స్మశానం భూములను సైతం వదలడం లేదు. చాబోలు ఇండస్ట్రీయల్ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారు. వైసీపీ నేతలకు చెందిన భూములు మాత్రం గ్రీన్ జోన్ , కమర్షియల్ జోన్‌లో కేటాయించి పేదలకు చెందిన భూములను మాత్రం ఇండస్ట్రీయల్ జోన్ లో కలపడం దారుణం. వైసీపీ నేతలు వేస్తున్న వెంచర్లలో ని భూములను కాపాడుకోవడం కోసం చిన్నా చితక రైతుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు.



టీడీపీతో బహిరంగ చర్చకు వచ్చే దమ్ము శిల్పా రవికి ఉందా అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో అనేక ప్రలోభాలకు గురి చేసి గెలిచిన శిల్పా రవి లోకేష్ గురించి మాట్లాడే అర్హత లేదు. నాలుగేళ్లలో ఏం పీకారని మీడియా ముందు చంకలుగద్దుకుంటు న్నారు? టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులకు రంగులు మార్చి రీ ఓపెనింగ్‌లు చేసుకుంటూ ప్రచారం చేసుకోవడం తప్పా సొంతంగా సాధించింది శూన్యం. నంద్యాలలో తాము అభివృద్ధి చేశామని గొప్పగా చెప్పుకు నే ఒక్క పనైనా శిల్పా రవి చేశారా? మెడికల్ కాలేజ్ భూములను బలవంతంగా లాక్కునే ప్రయత్నం చేశారు. అబద్దాలతో కాలం గడపాలని చూస్తే ప్రజలు ఊరుకునే పరిస్థితి లేదు. అబ్దుల్ సలాం కుటుంబానికి వైసీపీ చేసిన న్యాయం ఏంటో బహిరంగ చర్చకు రావాలి. టైమ్ పాస్ కోసం ప్రెస్ మీట్ పెట్టి మాపై నిందారోపణలు చేస్తూ చూస్తు ఊరుకునేది లేదు. రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని వైసీపీ ప్రభుత్వం లో నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని, వైసీపీ ఆగడాలకు కళ్లెం వేయడంతో పాటు వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని భూమా బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు.

# ఇచ్చిన మాటను, చేసిన వాగ్దానాలను నిలుపుకోలేని వ్యక్తులే ఛీటర్స్

### టిడిపి ఇంచార్జి బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ఇచ్చిన మాటను, చేసిన వాగ్దానాలను నిలుపుకోలేని వ్యక్తులనే ఛీటర్స్ అనే అంటారని, ఈ విషయమే మా నాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ప్రస్తావించడం జరిగిందని, గుమ్మడి కాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లు శ్రీశైలం వైసీపీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి స్పందించి లోకేష్‌పై నోటికొచ్చినట్లు దుర్భాషలాడటం దారుణమని శ్రీశైలం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. యువగళం క్యాంప్ సైట్ నుంచి మీడియాతో మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే ఎక్కువ అభివృద్ధి జరిగిందని, తాము ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం జరిగిందన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో శ్రీశైలం అభివృద్ధికి శిల్పా చక్రపాణి ఏం చేశారో చెప్పాలని బుడ్డా ప్రశ్నించారు. అభివృద్ధి చేయమని కోరినంత మాత్రానే మాపై బూతులు తిట్టడం సరికాదన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై తాము ప్రశ్నించిన ఒక్కదాని కూడా శిల్పా చక్రపాణి వద్ద సమాధనం లేదు కాబట్టే అనవసరమైన విషయాలతో మీడియా ముందుకు కాలయాపన చేస్తున్నారని అన్నారు. ప్రశ్నించిన మాపై వ్యక్తిగతంగా మాటల దాడికి దిగడం దుర్మార్గమన్నారు. శ్రీశైలం అభివృద్ధికి శిల్పా తన మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని ఈ నాలుగేళ్లలో ఎందుకు అమలు చేయలేదో చెప్పాలన్నారు. వర్ధన్ బ్యాంకులో చోటుచేసుకున్న అవకతవకలపై చక్రపాణికి సంబంధం లేకపోతే సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదో చెప్పాలన్నారు. నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి లేకపోగా అరాచకం రాజ్యమేలుతుంది. ప్రశ్నించిన వారిపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టించాలని చూస్తున్నారు. శిల్పా చక్రపాణిలా తాము ఎవరికి అమ్ముడుపోలేదని, బుడ్డా రాజశేఖర్ రెడ్డి కుటుంబాన్ని కొనే సత్తా ఎవరికి లేదన్నారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ఈ నాలుగేళ్లలో ఏం చేశారో చెప్పుకోలేని స్థితిలో ఈ రోజు వైసీపీ నాయకులు ఉన్నారని, అటువంటి వ్యక్తులు మాపై విమర్శలు చేయడం దుర్మార్గమన్నారు. అధిక వడ్డీలు ఇస్తామంటూ ఊరుపేరులేని బ్యాంకులు ఏర్పాటు చేసి ప్రజల నుంచి డబ్బు వసూల్ చేయడం, అనంతరం బోర్డు తిరగేయడం లాంటి అలవాట్లు తమకు లేవన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో టీడీపీ ఏం చేసిందో, వైసీపీ ఏం చేసిందో చర్చించేందుకు బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, శిల్పాకు అనుకూలమైన మీడియాను తీసుకొచ్చినా తమకు అభ్యంతరం లేదన్నారు. అలా కాకుండా నిత్యం మీడియా ముందుకు వచ్చి టీడీపీపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే నాలుక కోస్తామని హెచ్చరించారు. శిల్పా కుటుంబాన్ని తాము ఏనాడు ఒక్క మాట



అనలేదని, అయినా శిల్పా రవి తమతో జగడానికి కాలుదువ్వుతున్నారని, విషయం తెలియకుండా మాట్లాడి పరువు తీసుకోవద్దని హితవు పలికారు. చక్రపాణి శ్రీశైలంలో చేసిన అవినీతి, అక్రమాలపై తాము పార్టీ పరంగా ఖండిస్తున్నామని ఇందులో ఎటువంటి వ్యక్తిగత విభేదాలు లేవన్నారు. ఒకవేళ నాతో గొడవలకు రావాలనకుంటే తాను సిద్ధంగా ఉన్నానని బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు.

# విద్యుత్ కోతలతో అల్లాడుతున్న ప్రజలు : మన్నవ మండిపాటు

ఒక వైపు వేసవి తీవ్రత, మరోవైపు విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడిపోతుంటే... రాష్ట్ర ప్రభుత్వం కోతలు లేని విద్యుత్‌ను సరఫరా చేస్తుందని బులుగు, నీలి మీడియా ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదనపు లోడ్ రిలీఫ్ పేరుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆకస్మికంగా విద్యుత్ సరఫరాను నిలిపివేయడం దారుణమని మండిపడ్డారు. ఈ మేరకు గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత వారం రోజుల వ్యవధిలో ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా రోజులో ఐదు నుంచి ఆరు గంటల పాటు అప్రకటిత విద్యుత్ కోతలు విధించడాన్ని వ్యతిరేకిస్తూ ఇటీవల గుంటూరు నగరంలో ప్రజలు అర్ధరాత్రులు రోడ్డపైకి వచ్చి ఆందోళన చేసిన విషయం బులుగు మీడియాకు కన్పించలేదా? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ప్రజల్ని తప్పుడు హామీలతో నమ్మించిన జగన్మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, రాష్ట్ర విద్యుత్ రంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీశారని మండిపడ్డారు. చంద్రబాబు 2014లో ముఖ్యమంత్రి అయ్యేనాటికి రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 9529 మెగావాట్లుగా ఉంటే, 2019నాటికి దాన్ని19,080 మెగావాట్లకు పెంచి, ఏపీని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చి జగన్‌రెడ్డి చేతిలో పెట్టారు. ఐదేళ్ల టీడీపీ పాలనలో ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా కోతలు లేని విద్యుత్ సరఫరా అందించారు. గడచిన నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం అదనపు విద్యుత్ సామర్థ్యం పెంచకపోగా... విద్యుత్ కోతలు పెంచారు. ఇప్పటికే 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.17,093 కోట్లు భారాలు మోపారు. ఇదికాక మరో రూ.37,500 కోట్లు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అప్పులు తెచ్చి మొత్తం రూ.57,188 కోట్లు భారాలు విద్యుత్ వినియోగదారులపై మోపారు. రూ.57 వేల కోట్ల




భారాలు మోపినా కూడా విద్యుత్ సేవలు పెరగలేదు. పైగా విద్యుత్ కోతలు పెరిగాయి. ఇవేవి బులుగు, నీలిమీడియాకు కన్పించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిద్ర మొల్కొని కోతలు లేని విద్యుత్ సరఫరాను అందించాలని మన్నవ మోహనకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మీడియా ప్రతినిధులపై అవినాష్ అనుచరుల దాడి అమానుషం : పాతర్ల రమేష్

కడప ఎంపీ వై.ఎస అవినాష్ రెడ్డి అనుచరులు మీడియాపై దాడి చేయడం దుర్మార్గమని, దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశార. అమరావతిలో శుక్రవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంలో జర్నలిస్టులే సలహాదారులుగా ఉండి కూడా మీడియాపై దాడి చేసిన వారిని సమర్థించడం సిగ్గుచేటున్నారు. ఏబీఎన్ ప్రతినిధులపై అవినాష్ రెడ్డి అనుచరులు దాడి చేస్తూ... ఏబీఎన్ వాహనాలు, కెమెరాలు ధ్వంసం చేయడం దుర్మార్గమన్నారు. వాస్తవాలు వెలికి తీసి నిజాలు నిర్భయంగా ప్రసారం చేసే మీడియా పైన అవినాష్ రెడ్డి రౌడీలు దాడి చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనన్నారు. వివేక హత్య కేసులో అవినాష్ రెడ్డి అడ్డంగా



దొరికిపోయాడని, సిబిఐ విచారణకు పిలిచినా ప్రతిసారి ఏదో వంకలు చెపుతూ తప్పించుకుంటున్నారని అన్నారు. అవినాష్ రెడ్డిని సిబిఐ విచారణకు లైవ్ కవరేజ్ కి వెళ్ళి నా మీడియాపై దాడి చేయడం ప్రజాస్వామ్యంలో మాయని మచ్చని అని రమేష్ పేర్కొన్నారు.

# సిబిఐకి దేశంలో అందరూ భయపడుతుంటే ఏపీలో వైసిపి సిబిఐని భయపెడుతుంది

### టిడిపి పొలిట్ బ్యూరో మెంబర్ బోండా ఉమా

సీబీఐ కి దేశంలో అందరూ భయపడుతుంటే ఏపీ లో వైసీపీ సిబిఐ నీ భయపెడుతోంది వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి వివేకా కేసులో పక్కా గా దొరికిపోయిన ఇప్పటి వరకూ సీబీఐ అరెస్టు చేయలేకపోయిందని పొలిట్ బ్యూరో మెంబర్ బోండా ఉమా ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబిఐ



విచారణకు పిలిచినా ప్రతి సారి ఎదో వక వంకతో అవినాష్ రెడ్డి తప్పు కొంటున్నాడు. అమ్మ కి ఆరోగ్యం భగలేధని రేపు మా ఇంట్లో కుక్క పిల్ల తప్పి పోయిందని చేపుతడేమో దేశంలో ఇప్పటి వరకూ సీబీఐ ఈ విధంగా ఎవరి కి అవినాష్ రెడ్డి కి లాగా ఉదాసీనంగా వుండ లేదు. ముందస్తు బెయిల్ కోసం అవినాష్ రెడ్డి వందల కోట్లు ఖర్చు పెట్టారు ఎక్కడిది ఈ డబ్బు, ఎవరు ఇచ్చారు. వివేకా కేసులోఅవినాష్ రెడ్డి చిన్న చేప అసలు తిమింగలాలు ఇంకా వున్నాయి చిన్న చేపే సిబిఐ నీ ఈవిధంగా చేస్తే తిమింగలాలు ఏమి చేస్తాయో అని బోండా ఉమా అన్నారు.

# యువతకు ఉద్యోగ కల్పన బాధ్యత నాదే

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ ప్రభుత్వం పై చంద్రబాబు నిప్పులు చెరిగారు. తెలుగు యువత మెండుగా ఉండే రాష్ట్రం ఏపీ అని నిరూపించుకోవాలి. తెలుగు యువతకు అండగా ఉంటాను. మీ అన్నగా, మీ కుటుంబ సభ్యుడిగా, మీ కుటుంబ పెద్దగా నేను చూసుకుంటాను అని చంద్రబాబు భరోసా ఇచ్చారు. రాష్ట్రానికి పెట్టుబడులు తేవడంలో 14వ స్థానానికి వచ్చేసాం. నేను ఉన్నప్పుడు మొదటి స్థానంలో ఉన్నాం. విశాఖపట్నంలో మూడుసార్లు విశాఖ సమ్మిట్ సదస్సులు పెట్టాను. 16 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొచ్చాను. ఎక్కడికక్కడ పనులు ఆగిపోయి ఉన్నాయి.ఆరు లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చిన పార్టీ టిడిపి అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలు జగన్ పై బాగా ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. నాలుగు సంవత్సరాల్లో ఈ ప్రభుత్వం మీకేమైనా చేసిందా? మీ జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? సామాన్యుల ఆదాయం పెరిగిందా? అని చంద్రబాబు ప్రశ్నించారు. ఖర్చులు పెరిగాయేగానీ ఆదాయం మాత్రం పెరగలేదు. మీ జీవితాలన్నీ ఆవిరి అయిపోతున్నాయి. దీనికి కారణం జగన్ అని ఆరోపించారు. డిజిటల్ కరెన్సీ పై నాడు కేంద్రానికి నేనే రిపోర్టును ఇచ్చాను. ఈ దేశంలో అవినీతిపరులు ఉన్నారు. ప్రజల ఆస్తులన్నింటినీ స్వాధీనం చేసుకుంటున్నారు. ఎన్నికల్లో డబ్బులు ఖర్చు పెట్టి గెలవాలని చూస్తున్నారు. రాష్ట్రంలోని సంపదను కొందరు దోచేస్తున్నారు. 2000 రూపాయల నోట్లు రద్దు చేయమని నేను కేంద్రానికి గతంలో సూచించాను. రాజకీయ నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని సూచించా. మనీ లాండరింగ్ జరుగుతోందని చెప్పా. పెద్ద నోటు రద్దు శుభ సూచకం అని చంద్రబాబు పేర్కొన్నారు. నేను ఎల్లప్పుడు ప్రజల తరపున పోరాడతాను. సీఎం జగన్ ధనపిశాచి.ఎంత వచ్చినా అతనికి చాలడం లేదు. అనేక రకాల పిచ్చి వాళ్ళు ఉంటే జగన్ మాత్రం డబ్బుల పిచ్చోడు. రాష్ట్రంలోని సంపద అంతా అతనికే కావాలి. డబ్బుల కోసం మిమ్మల్ని చంపుతాడు, ఎవరినైనా చంపేస్తాడు అని ఆరోపించారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు బాగా పెరిగాయి. వంటగ్యాసు పెరిగింది. కరెంటు చార్జీలు పెరిగాయి. కరెంటు కోతలు కూడా ఉన్నాయి. 8 సార్లు కరెంటు చార్జీలు పెంచారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారు. ఇది న్యాయమా? తమ్ముళ్ళు. మీరే చెప్పాలి అని చంద్రబాబు ప్రశ్నించారు. స్వాతంత్ర రాకముందు స్వాతంత్ర్య సమరయోధులు ఇదే మాదిరిగా రోడ్ షోలు నిర్వహించి స్వాతంత్రం వచ్చేలా చేశారు. అదే మాదిరిగా మన నాయకుడు ఎన్టీ రామారావు చేశారు. చైతన్య రథం పై రాష్ట్రం మొత్తం తొమ్మిది నెలలు తిరిగి మిమ్మల్ని అందరిని కలిసి చరిత్ర సృష్టించారు అని చెప్పారు.ఇలాంటి రోడ్ షోలను నిరోధించాలని జగన్ ప్రయత్నించి భంగపడ్డారు. నేను నిర్వహించే రోడ్ షోలకు జనం విపరీతంగా వస్తున్నారు. పోలీసులు సహకరించారు వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని చెప్పారు. రోడ్ షోలు పెట్టుకొనే హక్కు ప్రతిపక్షాలకు ఉంది. ప్రజల బాధల్ని తెలియజేసే హక్కు ప్రతిపక్షాలకు ఉంది. ఎవరైనా అన్యాయం చేస్తే నిలదీసే హక్కు కూడా ప్రతిపక్షాలకు ఉంది. ధరలు పెరిగితే నిరసన ప్రదర్శనలు చేసే హక్కు ప్రతిపక్షాలకు ఉంది. ఈ విషయాలను హైకోర్టు చాలా స్పష్టంగా తెలిపింది అని చంద్రబాబు వివరించారు. వెనుకబడిన జిల్లాలు ఉండే ప్రాంతం. పేదవారు ఉండే ప్రాంతం ఉత్తరాంధ్ర ప్రాంతం. వెనుకబడిన వర్గాలు ఉండే ప్రాంతం ఉత్తరాంధ్ర ప్రాంతం. నీతి నిజాయితీకి మారుపేరు ఉత్తరాంధ్ర జిల్లాలు. మంచికి మారుపేరు విశాఖపట్నం. అలాంటి ఈ ప్రాంతంలో వైసిపి వచ్చి నాశనం చేసింది అని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో అరాచకాలు పెరిగిపోయాయి. మీ ఆస్తులు కబ్జా చేస్తున్నారు. వైసీపీ గద్దలు విశాఖపట్నం మీద వాలాయి. ఈ నాలుగు ఏళ్ళల్లో 40 వేల కోట్ల రూపాయల ఆస్తుల్ని కబ్జా చేశారు. ప్రభుత్వ భూములను వాళ్లకు కావాల్సిన వారికి ఇచ్చి దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్నట్లు పంచుకున్నారు. రాష్ట్రంలో అనేక భూములు కబ్జాకు గురయ్యాయి. మధురవాడలో 5 ఎకరాల 50 సెంట్లు



అంటే 700 కోట్ల రూపాయలు భూములు వైసీపీ నాయకులు దోచేశారు. రేడియంట్ పేరు పెట్టి 1000 కోట్ల ఆస్తి కబ్జా చేశారు. జగన్ చిన్నాన్న కొడుకు వైఎస్ అనిల్ రెడ్డి పులివెందుల నుంచి వచ్చి కబ్జాకు పాల్పడుతున్నాడు అని చంద్రబాబు ఆరోపించారు. విశాఖపట్నం ఎవడబ్బసొమ్ము? మీరే చెప్పాలి. దీనికి సమాధానం చెప్పే దమ్ము, ధైర్యం వైసిపి నాయకులకు లేదు. పులివెందుల వ్యక్తి ఇక్కడికి వచ్చి, 50 ఎకరాలు దోచేశాడు. ఒక్కొక్క ఎకరా 20 కోట్లు పలుకుతుంది. ఇది ఎవరబ్బ సొమ్ము? అడిగేవాడు, దబాయించేవాడు లేడని, అడిగితే తప్పుడు కేసులు పెడుతున్నారు. నేను వైసీపీ నాయకులకు భయపడతాను అనుకుంటున్నారు. నేను పెద్దపెద్ద బాంబులకే భయపడలేదు. వీళ్ళకి ఎందుకు భయపడతానా? అని ప్రశ్నించారు. గంగవరం పోర్టు ఏమైందో ప్రజలు చూశారుగా. కార్తీకవనం, ప్రేమ సమాజం, వాల్తేరు క్లబ్బు, వెంకోజీపాలెంలో ల్యాండ్స్ అన్ని ఎక్కడికక్కడ కొట్టేశారు.అన్నా క్యాంటీన్లను తీసేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. తండ్రి హత్యపై కుమార్తె ప్రాణాలు కూడా లేక్క చేయకుండా పోరాడుతోంది. అని చంద్రబాబు చెప్పారు. బాబాయ్ కిల్లర్ అవినాష్ రెడ్డి డ్రామాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఆయన డ్రామాల గురించి ఒక సినిమా తీయొచ్చు, థ్రిల్లింగ్, సస్పెన్స్ తో కూడిన సినిమాను తీయొచ్చు. అవినాష్ రెడ్డిని సిబిఐ కూడా పట్టుకోలేకపోతోంది. నేరస్తుడికి అధికారం ఇవ్వడమే మనలోని బలహీనత. జగన్ కి నేరాలు చేసే అలవాటుంది. నేరాలు చేసి డబ్బులు బాగా సంపాదించాడు. బాబాయిని హత్య కేసు వ్యక్తిని కాపాడటానికి జగన్ అన్ని విధాల ప్రయత్నిస్తున్నాడు. వివేకా హంతకునికి శిక్ష పడాలి. శిక్ష పడేవరకు వదిలిపెడితే ఎవరికీ రక్షణ ఉండదు. జగన్ పాలనలో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అనేక కంపెనీలను తిరిగి పంపించేసిన ఘనత ఈ ముఖ్యమంత్రికే దక్కింది.కన్వెన్షన్ హాల్, షాపింగ్ మాల్, టూరిజంను అభివృద్ధి చేయడానికి పెట్టుబడిదారులు వస్తే వారిని తరిమేశారు. లులు గ్రూప్ పెట్టుబడిదారులకు అనుమతించివుంటే వారు రూ.2,200 కోట్లు పెట్టుబడి పెట్టివుండేవారు. 7,000 మందికి ఉద్యోగాలు వచ్చేవి. అలాంటిది వాటా అడిగి వాటా ఇవ్వలేమని చెప్పడంతో పెట్టుబడిదారులను తరిమేశారు. నా జీవితంలో మళ్లీ ఈ రాష్ట్రానికి రామని పారిపోయారు. ఇలాంటి వ్యక్తి విశాఖపట్నానికి న్యాయం చేస్తాడా? అని ప్రశ్నించారు. ఈ ముఖ్యమంత్రి ఫ్రాంక్లిన్ టెంపుల్ , ఫార్చ్యూన్ కంపెనీలను పంపించేశాడు. భావనపాడు పోర్టును కూడా రాకుండా చేశారు. విశాఖను చెరబట్టాడు. భావనపాడు పోర్టు వస్తే దాన్ని క్యాన్సిల్ చేశాడు. పనులన్నీ వాళ్ళ మనుషులకు ఇస్తున్నారు. భోగాపురం పోర్టు నేను ఉండి ఉంటే పనులు పూర్తయ్యేవి. వేసిన ఫౌండేషన్ కి మళ్ళీ ఫౌండేషన్ వేశాడు. కమిషన్లు తీసుకొని మళ్ళీ పనులు వారికే ఇచ్చే పరిస్థితికి వచ్చారు అని చెప్పారు. జగన్ రాక ఉత్తరాంధ్రకి ఒక శనిగ్రహం అని చంద్రబాబు విమర్శించారు. నేను అమరావతిని రాజధానిగా చేసి విశాఖపట్నంను ఆర్థిక రాజధానిగా టూరిజం హబ్ గా చేద్దామనుకున్నాను. విశాఖపట్నంను ఐటీ హబ్ గా తయారు చేయాలని ప్రణాళికలు తయారు చేశాను. జగన్ శనిలా వచ్చి మూడు ముక్కలాట ఆడుతున్నాడు. విశాఖపట్నం పైన జగన్మోహన్ రెడ్డికి ప్రేమ లేదు. జగన్ కి మీఆస్తుల మీద ప్రేమ ఎక్కువ. మీ భూములకు విలువ ఉంది కాబట్టి జగన్ కు మీ భూముల పైన ప్రేమ ఉంది అని చంద్రబాబు చెప్పారు. అమరావతి వద్ద ఉన్న భూములు అన్ని రైతులవి. అమరావతి సొంత భూములను అమ్మాలని చూశాడు. చివరకు రిషికొండను కూడా వదలలేదు.రుషికొండను బోడిగుండు చేశాడు. రిషికొండ చారిత్రాత్మకమైన కొండ. రిషికొండలో సప్త ఋషులు జపాలు చేసేవారు. మెడిటేషన్ చేసేవారు. అలాంటి రిషికొండను నాశనం చేశాడు అని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ జిల్లా అభివృద్ధి ఆగిపోయింది. జగన్ అరాచకాలు పెరిగిపోయాయి. విపరీతంగా దోచుకునే పరిస్థితికి వచ్చారు అని ఆరోపించారు. అనకాపల్లి అనంగానే అనకాపల్లి బెల్లం గుర్తుకొస్తుంది. రాష్ట్రంలోనే అనకాపల్లి బెల్లం మార్కెట్లో నెంబర్ వన్. మా నాన్న కూడా చెరుకు పంట వేసి బెల్లం తయారు చేసేవాడు. చెరుకు రైతుల సమస్యలు తెలిసిన వ్యక్తిని నేను అని చెప్పారు. ఎన్నికలకు ముందు జగన్ రూ. 3,500 ఇప్పిస్తాను అని చెప్పి ఇవ్వలేదు. గతంలో 80,000 ఎకరాలు చెరుకు పంట వేసేవారు. ఇప్పుడు దిగుబడి 32 వేల ఎకరాలకు తగ్గిపోయింది. విజిలెన్సువారిని రైతులపైకి పంపించి రైతులపై తప్పుడు కేసులు పెట్టించారు. ఈ తప్పుడు కేసులు భరించలేమని రైతులు పంట వేయడమే మానేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మీ మీద దాడులు ఉండవు. మళ్లీ అనకాపల్లి బెల్లం మార్కెట్ కు పూర్వ వైభవాన్ని తీసుకొస్తాను అని చంద్రబాబు హామీ ఇచ్చారు. గతంలో గోదావరి జిల్లా నీళ్లు ఈ ప్రాంతానికి కావాలని కోరి ఉన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తి చేస్తే ఈ వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందగలవు అని అయ్యన్నపాత్రుడు కోరారు. శాశ్వతంగా నీటి సమస్యలు పరిష్కారం అవుతుందని కోరారు. నేను ఉండి ఉంటే పోలవరం పూర్తయ్యేది అని చెప్పారు.



చైతన్యరథం

https://www.telugudesam.org/



జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు పడుతున్నారు. ఈ వేసవిలో పేద ప్రజలు కరెంటు కష్టాలు ఉన్నాయని ప్రతి పేద వాడి మీద కరెంటు చార్జీల బాదుడే బాదుడు

-కోండ్రు మురళీమోహన్, మాజీ మంత్రి

# ఉత్తరాంధ్ర జిల్లాల ద్రోహి సీఎం జగన్: కోండ్రు

విజయనగరం జిల్లా ఎస్.కోట నియోజకవర్గ కేంద్రంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం నిరంతరం శ్రమించాలని దిశా నిర్దేశం చేశారు. తెదేపా అధికారంలోకి రావాలని ప్రజానీకం కోరుకుంటోందని.



సమర్థవంతమైన పాలన సంక్షేమం అభివృద్ధి చేసిన ఘనత టీడీపీదే అని అన్నారు

# రాళ్ల దాడిలో గాయపడి మరణించిన రాజయ్య కుటుంబానికి రూ. 10 లక్షల ఆర్థిక సాయం

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో టీడీపీ అధినేత చంద్రబాబుపై చోటుచేసుకున్న రాళ్ల దాడిలో తీవ్రంగా గాయపడి చనిపోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చేదూరి రాజయ్య పార్థివదేహానికి టీడీపీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల్పించారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సూచనల మేరకు రాజయ్య కుటుంబానికి రూ. 10 లక్షల ఆర్థిక సాయాన్ని నేతలు అందజేశారు. కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు తన వంతగా సాయంగా మరో రూ.50వేలు రాజయ్య కుటుంబానికి అందజేశారు. రాజయ్య లేని లోటు తాము పూడ్చలేమని, భవిష్యత్తులో ఏ అవసరమొచ్చినా తాము అండగా ఉంటామని నేతలు



భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, కనిగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ ఉగ్ర నరసింహరెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



యువగళం పాదయాత్రలో పాల్గొన్నా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి తదితరులు

# ఉపాధి కూలీలను పరామర్శించిన అయ్యన్న

నాతవరం మండలం "వై.డి.పేట" పంచాయతీలో గల 'ఎర్రిగెడ్డ' లో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలను కలుసుకొని, వారి సమస్యలు తెలుసుకొని వారికి మజ్జిక ప్యాకెట్ లు పంచిన మాజీ మంత్రివర్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఉపాధి హామీ పథకంలో సుమారు 3 వందల మంది వరకు పని చేస్తున్నారని ఇక్కడే కాదు రాష్ట్రమంతా చంద్రబాబు ప్రభుత్వంలో 97 లక్షల మందికి జాబు కార్డులు ఇచ్చామన్నారు. ఇవే కాకుండా నాటి గవర్నమెంట్ లో మట్టి తవ్వడం కష్టంగా ఉంది కాబట్టి కూలీ పనులు



కంటే అదనంగా డబ్బులు ఇద్దాం అని ఆలోచన చేసి 30 శాతం కూలి పనులు కంటే అదనంగా డబ్బులు ఇవ్వాలని సెంట్రల్ గవర్నమెంట్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఈ సమస్యపై ఈ రోజు సాయంత్రం అనకాపల్లి వస్తున్న చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని వ్యాఖ్యానించారు.

# ఆదిమూలపు సురేష్‌ను తక్షణమే పదవి నుండి భర్తరఫ్ చేయాలి

యర్రగొండపాలెంలో టిడిపి కార్యకర్త రాజయ్య మృతికి కారకులైన మంత్రి ఆదిమూలపు సురేష్ ను తక్షణమే పదవి నుండి భర్తరఫ్ చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు డిమాండ్. రాజ్యాంగ బద్ధంగా నడుచుకుంటానని ప్రమాణం చేసి, అధికారాన్ని



అడ్డుపెట్టుకొని పోలీసుల సమక్షంలో రాళ్లదాడికి పాల్పడ్డారు. అధికార గర్వంతో, తన ఉనికిని చాటుకోవడానికి చట్టాన్ని చేతిలోకి తీసుకొని తన అనుచరులను ఉసిగొలిపి రాళ్ల దాడికి పాల్పడి రాజయ్యను పొట్టన పెట్టుకున్నాడు. ఆదాయానికి మించిన ఆస్తులు కేసులో సిబిఐ విచారణ ఎదుర్కొంటున్న మంత్రి ఆదిమూలపు సురేష్ మంత్రి పదవికే కళంకం తెచ్చాడు. రాళ్లదాడిలో రాజయ్య మృతికి కారకులైన మంత్రి ఆదిమూలపు సురేష్, అతని అనుచరులపై ఐపిసి 302 సెక్షన్ కింద కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలి. వైసీపీ పాలనలో ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఒక్క పరిశ్రమ అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. సొంత నియోజకవర్గమైన మాడుగులకు సరియైన రోడ్డు వేయించలేని మంత్రివి చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి పై మాట్లాడటం సిగ్గుచేటన్నారు. తెలుగుదేశం పార్టీని చంద్రబాబుని విమర్శించే అర్హత, నైతికత వైసీపీ మంత్రులకు, నాయకులకు ఏమాత్రమూ లేదని ఆరోపించారు.

# నల్లధనం అరికట్టేందుకు ఉపయోగకరమైన చర్య

**చంద్రబాబు గతంలోనే కీలక సూచనలు చేశారు: చెరుకూరి కుటుంబరావు**



2016లో నోట్ల రద్దుకు, ప్రస్తుతం మార్కెట్లో చలామణిలో ఉన్న రూ.2 వేల నోట్ల ను వెనక్కి తీసుకోవాలన్న రిజర్వ్ బ్యాంక్ నిర్ణయంలో చాలా తేడా ఉందని ప్రముఖ ఆర్థికవేత్త చెరుకూరి కుటుంబరావు అభిప్రాయపడ్డారు. ఆర్బిఐ క్రమంగా రూ.2 వేల నోట్ల చలామణిని తగ్గించింది. ప్రస్తుతం చాలా తక్కువ మంది దగ్గర మాత్రమే ఈ నోట్లు ఉన్నాయి. దీనివల్ల సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పెద్ద నోట్ల రద్దు పై గతంలోని అనేక కీలక సూచనలు చేశారు. నల్లధనం మరి కట్టేందుకు ఇది చాలా ఉపయోగకరమైన చర్య. నోట్ల పాక్షిక రద్దుగానే దిన్ని భావించాలని ఆయన పేర్కొన్నారు.



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇన్‌ఛార్జ్ డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

# మాగంటి బాబును పరామర్శించిన సాయి కళ్యాణి



గచ్చిబౌలిలోని కిమ్స్ ఆసుపత్రిలో కాలుకి గాయమై చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఏలూరు మాజీ పార్లమెంట్ సభ్యులు, మాగంటి బాబును తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కల్యాణి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకుని తొందరగా కోలుకోవాలని సాయి కల్యాణి ఆకాంక్షించారు.

# జగన్ పాలనలో కరెంటు కోతలు



జిల్లా టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ విఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని అందులో భాగంగా ఈ వేసవిలో పేద ప్రజలు కరెంటు కష్టాలు ఉన్నాయని ప్రతి పేద వాడి మీద కరెంటు చార్జీల బాదుడే బాదుడు వైసిపి ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది మరొకటి రైతులు పేద ప్రజలు కరెంటు కోతలతో వేసవిలో అల్లాడుతున్నారని అమీర్ బాబు అన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



కేవలం నాలుగేళ్ల పాలనలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత ఈ ప్రభుత్వానికి జగన్‌కే దక్కుతుంది

- నిమ్మకాయల చిన్నరాజప్ప, మాజీ మంత్రి

## అప్రకటిత విద్యుత్ కోతలపై టిడిపి ఆందోళన



కొత్తపేట నియోజకవర్గంలో అప్రకటిత విద్యుత్ కోతలు, వేళా పాళా లేకుండా కరెంటు తీసివేస్తుండటం పట్ల రాష్ట్ర టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో కొత్తపేట విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద తెలుగుదేశం పార్టీ నేతలు ఆందోళన చేశారు. రైతాంగం అవసరాలు,వేసవి గాలులు దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరా పూర్తిస్థాయిలో అందించాలని సత్యానందరావు ఏడీఏకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ సాక్షి దినపత్రికలో వచ్చిన "కోతల్లేని కరెంట్" కథనం చాలా హాస్యాస్పదంగా వుందని, ఒకపక్క మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు వేసవి తాపాన్ని తట్టుకోలేక కరెంటు లేక అనేక ఇబ్బందులు పడుతుంటే సాక్షి పేపరు వారు ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అప్రకటిత కరెంటు కోతలను ప్రభుత్వ దృష్టికి తీసుకు రావాలని కిరోసిన్ లాంతర్లతో వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు, గుత్తుల పట్టాభిరామారావు, వంటిపల్లి సతీష్, చిలువూరి సతీష్ రాజు, దండంగి మమతారామారావు, బూసి జయలక్ష్మి, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ ప్రజలకు ఇవ్వాలి: ఘంటా



తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కరెంట్ కట్‌లు ఎక్కువగా ఉండేవని, ప్రస్తుత వైకాపా ప్రభుత్వ హయాంలో కరెంట్ కట్ లు లేవని సాక్షి దినపత్రికలు అసత్య ప్రచారం చేయడాన్ని మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ, కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ ఖండించారు. విద్యుత్ పై అవాస్తవాలు వ్రాసిన సాక్షి దినపత్రిక ప్రతిని చించివేసారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. ఒక యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచింది లేదు, కరెంటు కోతలు బాగా పెరిగాయి, పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ప్రకటించారు, వినియోగదారులకు సేవలు నామమాత్రంగా ఇచ్చి చార్జీలు భారీగా పెంచారు. ఇప్పుడు ప్రతినెలా చార్జీలు పెంచుతామని ఏపీ ఈ ఆర్ సి చెప్తోంది. ఇది వైసిపి ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించి నాణ్యమైన విద్యుత్తును వినియోగదారులకు ఇవ్వాలని, రబీ సీజన్ లో పంటలు దెబ్బ తింటున్నందున రైతులకు నిరంతరాయంగా పగటిపూట తొమ్మిది గంటలు కరెంటు ఇవ్వాలని ,ఘంటా మురళీ రామకృష్ణ,కిలారు సత్యనారాయణ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇదేం ఖర్మ పత్రాలను ప్రదర్శించిన మాజీమంత్రి గొల్లపల్లి



మామిడికుదురు ఇదేం ఖర్మ కార్యక్రమం ద్వారా రాజోలు నియోజకవర్గ అరవై గ్రామాల ప్రజల నుండి సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ పత్రాలను మామిడికుదురు గ్రామంలో మాజమంత్రి గొల్లపల్లి సూర్యారావు మామిడికుదురులో ప్రదర్శించారు. అనంతరం ప్రత్యేక వాహనం లో అమలాపురం పార్లమెంట్ కార్యాలయానికి తరలించ్చారు. ప్రత్యేక వాహనాన్ని రాజోలు మండల పార్టీ అధ్యక్షులు జెండా ఊపి ప్రారంభించారు. మాజీ జడ్పీ చైర్మన్ నామన రాంబాబు పాల్గొని, ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ రాజోలు నియోజకవర్గం లో అరవై గ్రామాలలో సుమారుగా 47, 767 గృహాలు, 1,91,069 ఓటర్లు ఉన్నారని ఇందులో 35 వేల గృహాలను సందర్శించి సుమారు 1,40, 000 మంది ఓటర్లను కలసి ప్రతీ కుటుంబం నుండి ఒక్కరి చొప్పున ప్రజాభిప్రాయాన్ని సేకరించారని అన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో వైసిపి ప్రభుత్వ అసమర్ధ పాలనలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. రాష్ట్ర ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలతో బాటు, విద్యుత్తు బిల్లులు, ఆర్ టీ సి చార్జీలు, గ్యాస్ ధరలు, మద్యం ధరలు, ఎరువులు, పురుగు మందులు, గృహ నిర్మాణ సామగ్రి ధరలు విపరీతంగా పెరగడంతో ఆంధ్రప్రదేశ్ లో సామాన్యుడి బ్రతుకు భారంగా మారిపోయిందని గొల్లపల్లి అన్నారు.

## వ్యవస్థలను భ్రష్టు పట్టించిన ఘనత జగన్‌దే



రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించిన జగన్ విద్యుత్ రంగాన్ని పూర్తిగా నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడేటి చంటి విమర్శించారు. ఏలూరులో ఆయన ఒక ప్రకటన చేస్తూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మిగులు విద్యుత్తుతో రాష్ట్రాన్ని ఒప్పగిస్తే పాలన చేతకాని జగన్ ఈ నాలుగేళ్ల పాలనలో ఒక్క యూనిట్ కూడా అదనంగా ఉత్పత్తి చేయకుండా రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టి వేశారని మండిపడ్డారు. జగన్ రెడ్డి లూటీ, అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై 57,188 కోట్ల రూపాయల భారాలు మోపారని బడేటి చంటి ధ్వజమెత్తారు. కేవలం నాలుగేళ్ల పాలనలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలకు కోతల లేని నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలపై పెనుబారం మోపుతూ ఏడుసార్లు పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణం తగ్గించాలని, లేకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని బడేటి చంటి హెచ్చరించారు.

## అల్లవరంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



అల్లవరం మండలంలో పార్టీ అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మామిడిశెట్టి శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి చేయాలని,పెరిగిన ధరలను నియంత్రణలో తేవడానికి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న యువగళం పాదయాత్ర పై వస్తున్న ప్రజల ఆదరణ చూసి వైసీపీ నాయకులకు గుండె దడ పట్టుకుందని, కచ్చితంగా ఈ రాష్ట్రని బాగు చేసే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు.



తుని నియోజకవర్గంలో రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ యనమల కృష్ణుడు ఆధ్వర్యంలో తుని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ప్రజా సమస్యల కర పత్రాలను వాహనంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి పంపించారు. ఈ కార్యక్రమంలో తుని పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి మళ్ల గణేష్, కాకినాడ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు కుక్కడపు బాలాజీ, నియోజకవర్గ టీడీపీ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ దిబ్బ శ్రీను, కాకినాడ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ వల్లి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏలూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



ఏలూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం లో వివిధ డివిజన్ల పాద యాత్రలో ప్రజల నుంచి వచ్చిన సమస్యల వినతి పత్రాలను స్వీకరించి ఆ వినతి పత్రాలను బడేటి క్యాంపు కార్యాలయం నుంచి ఏలూరు జిల్లా టీడీపీ కార్యాలయానికి పంపిచారు. ప్రజాల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారం ఎలా చేయాలన్నది 27,28 న జరగబోయే మహానాడు లో టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నిర్ణయం తీసుకుంటారు అని ఏలూరు టీడీపీ ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణయ్య(చంటి) తెలియ చేశారు .



రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలుగుదేశం పార్టీ కైకలూరు మండల అధ్యక్షుడు పెన్మాత్స త్రినాధరాజు వ్యాఖ్యానించారు. "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పొందుపరిచి తెలుగుదేశం ప్రభుత్వంలో సమస్యలకై పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్.డి జానీ, పిజిఎస్.మాల్యాద్రి, పి.జోసఫ్ తంబి, పి.లక్ష్మిరాణి, బలే.యేసు, పి.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

చైతన్యరథం
https://www.telugudesam.org/



రైతు భరోసా కేంద్రాలు రైతు దగా కేంద్రాలుగా మారాయి. వైసీపీ ప్రభుత్వం నేటికీ సార్వాలో కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించలేదు.. గిట్టుబాటు ధరలేక ధాన్యం, మొక్కజొన్న, జొన్న, పసుపు తదితర పంటల రైతులు నష్టపోతున్నారు.

- బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే

# పంటకొనే నాథుడేడి?



అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను కొనుగోలు చేయని దుస్థితిలో ప్రభుత్వం ఉందని, దెబ్బతిన్న మొక్కజొన్నకు ధర ప్రకటించలేదని, ప్రభుత్వ యంత్రాంగం ఏం చేస్తుంది? ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారు? అని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం చంద్రగూడెం గ్రామం వద్ద మొక్కజొన్న, ధాన్యం కల్లాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం - ఛత్తీస్‌గఢ్ జాతీయ రహదారి వద్ద పంటను పోసుకొని దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు ఉన్నారని, ధాన్యం బస్తాకు మూడు వందల నుంచి నాలుగు వందల రూపాయల వరకు నష్టపోతుంటే పట్టించుకునే వారు లేరని, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు మీనమేషాలు లెక్కిస్తోందని, తడిచిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేసేందుకు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని చెబుతున్నా కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని, తేమశాతం, గింజల్లో నాణ్యతలేదని మెలిక పెడుతున్నారు.. దీంతో మొక్కజొన్న సాగు చేసిన రైతుల్లో అయోమయం నెలకొందని అన్నారు.

## విద్యుత్ వ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్ సర్కార్



2019 ఎన్నికల నాటికీ మిగులు విద్యుత్‌తో ఉన్న రాష్ట్రాన్ని చంద్రబాబు, జగన్మోహన్‌రెడ్డికి అప్పగిస్తే, ఈ 4 ఏళ్లలో విద్యుత్ వ్యవస్థను జగన్ సర్కారు సర్వనాశనం చేసి భ్రష్టు పట్టించారని మాజీ మంత్రి ప్రత్తిపాటి శుక్రవారం ఆరోపించారు. రాష్ట్రంలో ఒక వైపు తీవ్రమైన ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడిపోతుంటే, మరోవైపు విద్యుత్ కోతలతో జగన్ సర్కారు ప్రజలను మరింత అల్లాడిస్తున్నారని ప్రతిపాటి తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాలు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను 24 గంటలు సరఫరా చేయడమే కాకుండా, టీడీపీ ప్రభుత్వం అధికారం నుండి దిగిపోయే నాటికీ 10వేల మెగావాట్ల మిగులు విద్యుత్ ను వైసీపీ ప్రభుత్వానికి అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ విద్యుత్ సంస్థల్లో వాటి సామర్థ్యం మేరకు విద్యుత్ ఉత్పత్తి జరగకుండా చేస్తూ, మరోవైపు ప్రైవేట్ సంస్థల వద్ద అధిక ధరకు విద్యుత్ ను కొనుగోలు చేస్తూ, ముఖ్యమంత్రి వేల కోట్లు కమిషన్ రూపంలో దోచుకుంటున్నాడని ఆరోపించారు. 60 వేలకు వచ్చే ట్రాన్స్ఫార్మర్లను కాదని ఎంపీ అవినాష్ రెడ్డికి చెందిన షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ కంపెనీ వద్ద 1. 30 వేలకు ఒక్కొక్క ట్రాన్స్ఫార్మర్ను కొనుగోలు చేసి వేలకోట్లు దండుకుంటున్నారు.

## బందరుకు సమస్యల బాక్సులు



ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పెడన నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేస్తూ నింపిన ఫార్మ్స్‌ను వాహనంలో మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ ఆఫీసుకు పంపించారు. నియోజకవర్గ కాగిత కృష్ణప్రసాద్, అబ్జర్వర్ సాదరబోయిన ఏడుకొండలు శుక్రవారం జెండాఊపి వెహికల్‌ను పంపారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య దర్శి బొడ్డు వేణు గోపాలరావు, జెడ్పీటీసీ అర్జా నగేష్, మండల పార్టీ అధ్యక్షులు శలపాటి వీర ప్రసాద్, పోతన లక్ష్మి నరసింహ స్వామి, కూనపు రెడ్డి వీరబాబు, యక్కల శ్యామలయ్య ప్రధాన కార్యదర్శిలు సీరం ప్రసాద్, రత్తయ్య, బొర్రా కాశీ, సిరివెళ్ల శ్రీను, పార్లమెంట్ నాయకులు శ్రీరామమూర్తి, చిన్నా, క్లస్టర్స్ యూనిట్ ఇంఛార్జి, మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ధరల పెంపుపై ప్రజల్లో ఆందోళన



విద్యుత్, నిత్యావసరాల ధరల పెంపుతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని, ఇసుక పాలసీ భవన నిర్మాణ రంగం కోలుకోలేని దెబ్బతిందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గొల్లపూడి టీడిపి కార్యాలయంలోని శుక్రవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు, వినతుల ప్రత్యేక వాహనాన్ని ఆయన జెండా ఊపి విజయవాడ పార్లమెంట్ కార్యాలయానికి పంపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించిన గ్రామాల్లో మంచి స్పందన లభించిందని, నాలుగేళ్ల పాలనలో ఎక్కడా అభివృద్ధి అనేది లేదని, ఇప్పటికి ఎనిమిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. అయినా విద్యుత్ సరఫరా చేయలేక అప్రకటిత కోతలు విధిస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. వ్యవసాయ రంగాన్ని కూడా వాడుకుని అవినీతికి పాల్పడ్డారని. రోడ్లపై గుంతలు పూడ్చలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందన్నారు.

## వైసీపీ హయాంలో పేదల జీవితాలు అస్తవ్యస్తం




నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడంతో పేదల జీవితాలు అస్తవ్యస్తమయ్యాయని మాజీ ఎమ్మెల్యే బొండా ఉమమహేశ్వరరావు తెలిపారు. విజయవాడలోని సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెంట్రల్‌లో నిర్వహించిన ఇదేమి - ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రజలు అనేక సమస్యలు తెలియజేశారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఇచ్చిన పెన్షన్లను ఆపేశారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. వైసీపీ నాలుగున్నర సంవత్సరాల్లో 8 సార్లు కరెంటు చార్జీలు పెంచిందని, ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజల నెత్తిన భారం మోపుతోందని విమర్శించారు. సెంట్రల్ నియోజకవర్గంలో భవన నిర్మాణ కార్మికులు దాదాపు 50 వేల మంది నివసిస్తున్నారు. టీడీపీ హయాంలో ఉచితంగా ఇచ్చిన ఇసుకను వైసీపీ అమ్ముతుండడంతో అధిక రేట్లు పెట్టి ఇసుక కొనలేక నిర్మాణరంగం కుదేలైందని, దీంతో భవన నిర్మాణ కార్మికులు పస్తులుంటున్నారన్నారు. టీడీపీ హయాంలో టిడ్కో ఇళ్లు నిలిపివేయడంతో అప్పులు చేసి డీడీలు కట్టిన వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఇలా పలు సమస్యలను ఆయన తెలియజేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనితం సాంబశివరావు, ఎరుబోతు రమణారావు, గంటా కృష్ణమోహన్, దెందుకూరి మురళీకృష్ణంరాజు, బెజ్జం జైపాల్, భాగ్యలక్ష్మి, గొట్టుముక్కల వెంకీ పాల్గొన్నారు.

## చెత్తపన్నులతో ప్రజలపై పెనుభారం



రాష్ట్రంలో చెత్తపన్నులు విధించి జగన్‌రెడ్డి ప్రజలపై పెనుభారం మోపుతున్నాడని, రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్నాడని, జగన్ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు అన్నారు. ములకలూరు, కొండపోలు గ్రామాల్లో నూజెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు మీసాలు మురళీకృష్ణ అధ్యక్షతన శుక్రవారం జరిగిన "రాష్ట్రానికి ఇదేమి కర్మ" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైసిపి పాలనలో జరుగుతున్న అరాచకాలను ఎండగడుతూ ప్రతి ఇంటికి తిరిగి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసరాలు, సరుకుల ధరలు పెరిగి పేద మధ్యతరగతి కుటుంబాలు జీవన మనుగడ కష్టతరంగా మారితే నియంత్రించాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలు, అక్రమ కేసులు, దాడులు చేస్తూ అరాచక పాలన సాగించారన్నారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అధికారాన్ని అడ్డం పెట్టుకొని పొలిటికల్ రియల్ ఎస్టేట్ చేస్తూ వందల కోట్లు అక్రమార్జన్ను పొందుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎరబిక్కి వెంకట్రావు కంచర్ల కిరణ్ బాబు, కొండపల్లి వెంకట్రావు, ఎరబిక్కి రామాంజనేయులు, ఎర్రబెక్కి అంజనేయులు, మాజీ ఎంపీటీసీ మంద ఏసు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సారథి.. అవినీతికి పాల్పడలేదని ప్రమాణం చేస్తావా?

'ఇళ్ల స్థలాలపైన, పూడికతీత పైనా, అవినీతికి పాల్పడలేదని నీవుకొలిచే వెంకటేశ్వరస్వామిపై ప్రమాణం చేయగలవా?' అని పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథిని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై శుక్రవారం ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెనమలూరు నియోజకవర్గంలో ఏ గ్రామంలో చూసినా 90% అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని గర్వంగా చెప్పగలమన్నారు. యనమలకుదురు బ్రిడ్జి 90 శాతం పూర్తయినా, నాడు ఎలక్షన్లు రావడంతో ఆగిపోయిన దానిని నేటికి నాలుగు సంవత్సరాలు అయినా పూర్తి చేయలేని అసమర్థ శాసనసభ్యుడు కొలుసు పార్థసారథి అని, గతంలో మంత్రిగా ఉన్నప్పుడు ఆ బ్రిడ్జిని నితిన్ సాయి కన్స్ట్రక్షన్స్ భాగ్యస్వామ్యం ఉందని సాక్ష్యాలతో నిరూపిస్తే దానికి సమాధానం చెప్పలేదని, యనమలకుదురు గ్రామం నుండి మొదలుపెట్టి ఇంజనీరింగ్ కాలేజీ ఫ్లైఓవర్, పంట కాలువ రోడ్డు, కుందేరు బ్రిడ్జి, జగనన్న కాలనీలలో మెరక కోసం కృష్ణా నదిలో సిల్ట్ అక్రమంగా తరలింపు చేసి అవినీతికి పాల్పడ్డాడని, ఈరోజు జంగిల్ క్లియరెన్స్ పేరుతో కోట్ల రూపాయలు దండుకున్నాడని విమర్శించారు. ఒక్క ఛాన్స్ పేరుతో మోసపోయామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# దక్షిణ కోస్తా

చైతన్యరథం
https://www.telugudesam.org/



రాష్ట్ర ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలతో బాటు, విద్యుత్తు బిల్లులు, ఆర్ టీ సి చార్జీలు, గ్యాస్, మద్యం, ఎరువులు, పురుగు మందులు, ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యుడి బ్రతుకు భారంగా మారిపోయింది

– సోమిరెడ్డి చంద్రమ్మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి విశేష స్పందన



గుంటూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ నాయకులు మీడియా సమావేశం నిర్వహించి ఇదేం ఖర్మ మన రాష్ట్రనికి కార్యక్రమం నియోజకవర్గంలో చేపట్టినప్పుడు ప్రజల నుండి సేకలించిన వినతి పత్రాలను పార్లమెంట్ కార్యాలయానికి పంపించారు. ఈ సందర్బంగా నాయుకులు మాట్లాడుతూ 2022 లో డిసెంబర్ లో టీడీపీ ప్రారంభించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రనికి కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా యువత, మహిళలు, రైతులు పెద్ద మొత్తంలో పాల్గొని ప్రభుత్వ వ్యతిరేకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాము ఎదుర్కొంటున్న సమస్యల్ని టీడీపీ నాయకులకు వివరించారు. గడప గడపకూ మనప్రభుత్వం ప్రచారం సందర్భంగా ప్రతి వైసిపి మంత్రులకు,ఎమ్మెల్యేలకు, స్థానిక నాయకులకు ఎదురైన ప్రజాఆగ్రహం, దారుణమైన వైసిపి పాలనతో ప్రజలు ఎంతగా విసిగిపోయారని అన్నారు. జగన్ అండ్ కో రాష్ట్రాన్ని అడ్డంగా దోచేస్తున్నారు అని ప్రజలను నిలువున దోచేస్తున్న ఈ సీఎం దేశంలోని అత్యంత ధనిక సీఎంగా ఉన్నారు కానీ రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరి పైనా సగటున రూ.2లక్షల అప్పు ఉందని తెలియజేసారు. అన్యాయాలపై పోరాడి అణచివేతదారులను తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైంది అని ఏపి ఉజ్వల భవిష్యత్తు కోసం మా భాగస్వామ్య దృక్పథాన్ని సాకారం చేసే దిశగా మాతో కలిసి అడుగు వేయాల్సిందిగా కోరుతున్నాం అని తెలిపారు. ఈకార్యక్రమంలో కొఠారి నాగేశ్వరావు,కామేపల్లి శ్రీనివాసరావు,బండారు మదన్, షైక్ కపిల్ బాషా,రావుల పద్మజ, గుర్రాల రాజవిమల్, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, టి రవితేజ, కనుకుర్తి అంకరాజు, బోడపాటి హరిబాబు కనుమూరి సుబ్బారావు పాల్గొన్నారు.

## మీడియా ప్రతినిధులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: పుత్తా



అవినాష్ రెడ్డి బాగోతాన్ని కవర్ చేస్తున్న ఎబిఎన్, హేచ్ఎంటివిల ప్రతినిధులపై వైసీపీ రౌడీలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా అని టీడీపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఒక ప్రకటన లో అన్నారు. విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధిలపై దాడి చేసిన వైసీపీ గూండాలపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడి అమాను షమని, ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పత్రికా స్వేచ్ఛను హరిస్తూనే ఉన్నారని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయడంతోపాటు తక్షణమే వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజా ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



ఇటీవల దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురైన హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నా మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి త్వరగా కోలుకోవాలని మార్కాపురం పట్టణ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో దువా నిర్వహించారు.

## కనిగిరిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన



వైసీపీ ప్రభుత్వంలో కరెంట్ కోతలు విద్యుత్ చార్జీల బాదుడుపై టీడీపీ వినూత్న నిరసన ప్రదర్శించారు. కోతల్లేని కరెంట్ అని సాక్షి పేపర్‌లో వచ్చిన కథనం ప్రతులు దగ్ధం చేసిన టీడీపీ శ్రేణులు, ఈ కార్యక్రమం జరుగుతుండగానే కరెంట్ కట్ అవ్వడంతో ఆ సమయంలో సెల్ టార్చ్ వెలిగించి నిరసన తెలియజేసిన టీడీపీ శ్రేణులు.

## పత్రికా స్వేచ్ఛకు అడ్డుపడితే పతనం తప్పదు



మైదుకూరు బాబాయి హత్య కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి వాస్తవాలు వెలుగులోకి వస్తాయని సీబీఐ ముందుకు రాలేక వికృత చేష్టలకు పాల్పడుతున్నారని తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. పత్రికా స్వేచ్ఛకు అడ్డుపడితే పతనం తప్పదని అవినాష్ రెడ్డి చరిత్ర ఇంకా జైలుపాలేనని ఆరోపించారు. తెలంగాణ పోలీసులు వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని పత్రికలపై దాడులు చేసిన వ్యవస్థ, వ్యక్తి తగిన మూల్యం చెల్లించాలని, అవినాష్ అదోగతి తప్పదని నేట్లపల్లి అన్నారు.

## 21న బిసి ఐక్య కార్యాచరణను విజయవంతం చేయాలి



జగన్ అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు రద్దు చేసి బిసిలకు రాజకీయ అవకాశాలు దూరం చేయడమే కాకుండా స్కిల్ డెవలప్మెంట్, స్టడీ సర్కిల్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, విదేశీ విద్య వంటి విద్యా పథకాలు రద్దు చేసి బీసీ బిడ్డలకు చదువులు దూరం చేశాడని గుంటూరు జిల్లా బిసి విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 21వ తేదిన గుంటూరులో జరగబోయే జోన్3 స్థాయి బిసి ఐక్య కార్యాచరణ రౌండ్ టేబుల్ సమావేశ ప్రాంగణ ఏర్పాట్లను బిసి నాయకులతో కలిసి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లలో బిసిలకు జరిగిన అన్యాయంపై చర్చించడానికి, బిసి హక్కులను సాధించుకొనుటపై కార్యాచరణ రూపొందించుకొనుటకు టిడిపి రాష్ట్ర బిసి విభాగం అధ్యక్షులు కొల్లురవీంద్ర అధ్యక్షతన జోన్ 3 స్థాయి సమావేశం గుంటూరు నగరంలోని అరండల్‌పేట 12/1, ఫెర్టిలైజర్స్ కల్యాణ మండం నందు జరగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీమంత్రి యనమల రామకృష్ణుడు పాల్గొంటున్నారని, జోన్ 3 పరిధిలోని బిసి విభాగం నాయకులందరూ పాల్గొని బిసి ఐక్య కార్యాచరణ రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో రూ.34వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించి బీసీ సాధికారితను మంటగలిపారని అన్నారు. విలీనం పేరుతో వేలాది పాఠశాలల మూసివేతతో అధికంగా నష్టపోయింది మన బీసీ బిడ్డలే అన్నారు. బిసి కార్పొరేషన్లను నిర్వీర్యం చేసాడు. బిసి సబ్ ప్లాన్ మూసివేసాడు. బిసి బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్ని, ఇతర కార్యక్రమాలకు మళ్లించి బిసిలను నిలువునా ముంచేశాడని మేములకొండ శ్రీనివాస్ ధ్వజమెత్తారు. జోన్ 3 పరిశీలకురాలు తమ్మిశెట్టి రమాదేవి మాట్లాడుతూ బిసి ఐక్య కార్యాచరణ రౌండ్ టేబుల్ సమావేశమునకు బిసి ప్రతినిధులందరూ హాజరై బిసి హక్కులను కాలరాస్తున్న వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా కార్యాచరణ రూపొందించుకోవాలని కోరారు. తెదేపా బిసి నాయకులు నిమ్మల శేషయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో బిసిలు తీవ్ర వెనకబాటుకు గురువుతున్నారని, వైసిపి ప్రభుత్వ పాలనలో బిసిలకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. ప్రశ్నించేవారిపై, గొంతెత్తే వారిపై కేసులు పెడుతున్న జగన్ రెడ్డికి బీసీల సత్తా ఏంటో చాటి చెప్పాలి. బలహీన వర్గాల ఆవేదనలను ఉద్యమస్థాయిలో తీసుకెళ్లినపుడు మాత్రమే హక్కుల్ని సాధించుకోగలం అన్నారు. గుంటూరు పార్లమెంట్ బిసి విభాగం పరిశీలకులు అడకా శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీలు నోరెత్తకూడదు, హక్కుల్ని ప్రశ్నించకూడదు అనేలా గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో పాలన సాగుతోంది. బీసీలకు జగన్ రెడ్డి చేసిన దగా, ద్రోహం, అన్యాయానికి అంతే లేదని అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలో బిసిలు అత్యంత తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిసి విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శులు మద్దిరాల గంగాధర్, మల్లెల ఈశ్వరరావు, బిసి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు చావలి శ్రీనివాసరావు, టిడిపి బిసి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పుటూరి పేరయ్య, ఎన్టీఆర్ జిల్లా బిసి విభాగం అధ్యక్షులు కాకు మల్లికార్జున యాదవ్, పల్నాడు జిల్లా బిసి విభాగం అధ్యక్షులు మున్నా రాంబాబు, బట్రాజు సాధికార రాష్ట్ర కన్వీనర్ ప్రసన్నంజనేయ రాజా, మేదరి సాధికార రాష్ట్ర కన్వీనర్ ధూళిపాళ్ళ ఏసుబాబు, కృష్ణబలిజ సాధికార రాష్ట్ర కన్వీనర్ కావేటి వేణుగోపాల్, టిడిపి బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దేవేళ్ళ మల్లిఖార్జునరావు, జిల్లా బిసి విభాగం ప్రధాన కార్యదర్శి మాదాల చిన కొండలరావు, జిల్లా బిసి విభాగం కార్యనిర్వాహక కార్యదర్శులు వంగర ఏడుకొండలు, గట్టి శ్రీనివాసరావు, జిల్లా బిసి విభాగం మీడియా కోఆర్డినేటర్ సూరె శ్రీనివాసరావు, జిల్లా బిసి విభాగం ఉపాధ్యక్షులు నల్లబోయిన నాగేశ్వరరావు, నగరాల సాధికార రాష్ట్ర కన్వీనర్ యం. తిరుమలేశ్వరరావు, విశ్వబ్రాహ్మణ సాధికార జిల్లా కన్వీనర్ జంపని నాగేశ్వరరావు, తాడికొండ నియోజకవర్గ బిసి విభాగం అధ్యక్షులు నీలాల కృష్ణారావు, మేదరి సాధికార రాష్ట్ర సభ్యులు కె. శంకరరావు, దూదేకుల మాజీ డైరెక్టర్ కె. యం.ఇ హుస్సేన్, బిసి నాయకులు శేషయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



విధి నిర్వహణలో ఉన్న మీడియాపై దాడి చేసిన వైసీపీ గూండాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారు

– ఆర్.శ్రీనివాస రెడ్డి, టీడిపి పోలిట్ బ్యూరో సభ్యులు

# 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' ముగింపు సమావేశం



నారా చంద్రబాబు నాయుడు 2022 డిసెంబర్ 2వ తేదీన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన సందర్భంలో, రాప్తాడు నియోజకవర్గంలో కూడా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి. మన రాప్తాడు నియోజకవర్గానికి అనే కార్యక్రమాన్ని రామగిరి మండలం. కుంటిమద్ది పంచాయితీ. శ్రీహరిపురం గ్రామంలో పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించబడింది. ఆ రోజు నుంచి నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు ఎంపిక చేసిన గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఇంటికి వెళ్లి ఈ ప్రభుత్వ వైఫల్యాలను. రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే, అతని కుటుంబ సభ్యుల దందాలు, అవినీతి గురించి అభిప్రాయాల్ని సేకరించారు. అలా సేకరించిన ఫారాలను పార్లమెంటు తెదేపా కార్యాలయానికి పంపిస్తూ ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ముగిస్తున్నట్లుగా అనంతపురంలోని పరిటాల క్యాంప్ కార్యాలయంలో ఆమె ప్రకటించారు.

# పత్రికా స్వేచ్ఛకు అడ్డుపడితే పతనం తప్పదు

బాబాయి హత్య కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి వాస్తవాలు వెలుగులోకి వస్తాయని సీబీఐ ముందుకు రాలేక వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. హైదరాబాదులో అవినాష్ కాన్వాయ్‌ను చిత్రీకరిస్తున్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సిబ్బంది వాహనంపై అవినాష్ రెడ్డి రౌడీలు దాడి చేయడం అమానుషమని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బి. హరిప్రసాద్, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు పోతుగంటి పీరయ్య , బిస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ మండిపడ్డారు. పత్రికా స్వేచ్ఛకు అడ్డుపడితే పతనం తప్పదని అవినాష్ రెడ్డి చరిత్ర ఇంకా జైలుపాలేనని అన్నారు. హరి టవర్స్‌లో ఆయన మాట్లాడుతూ తప్పు చేయనప్పుడు సీబీఐ విచారణకు ఎందుకు రావడం లేదో అవినాష్ స్పష్టం చేయాలన్నారు. నీతిమాలిన పనులు చేస్తారనే



అనుమానంతో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అవినాష్ కాన్వాయ్ రూట్ ను చిత్రీకరించే ప్రయత్నం చేసిందన్నారు. దీంతో అవినాష్ నిజ స్వరూపం తేటతెల్లమయ్యిందని దాడి చేసిన దుండగులు వచ్చిన వాహనం నెంబర్‌ను గుర్తించారని. తెలంగాణ పోలీసులు వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని, పత్రికలపై దాడులు చేసిన వ్యవస్థ, వ్యక్తి తగిన మూల్యం చెల్లించిన చరిత్రలు ఉన్నాయని, అవినాష్ అదోగతి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి జిల్లా కార్యదర్శి గడ్డం శ్రీను, బాలకృష్ణ అభిమాన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, వంశీ పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగిస్తోంది



శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలంలోని కోటంక గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశాలాక్షి, ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా గెట్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగిస్తోంది దీంతో రాష్ట్రంలో ప్రజలందరూ అష్టకష్టాలు పడుతున్నారు వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి శూన్యం. వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు అవినీతి గురించి పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, లభించని ఇసుక, పెరిగిన సిమెంటు, పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు, ఇష్టానుసారంగా పెంచిన కరెంటు బిల్లులు, ఇంటి పన్నులు, బస్సు చార్జీలను పెంచడం పరిశీలిస్తే వైసీపీ దుర్మార్గపు పాలన అర్థం అవుతుందని తెలియజేశారు.



పత్తికొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కే.ఈ.శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో టీడిపి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన వైసిపి దుర్మార్గ పాలనలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నమోదైన ప్రజా సమస్యల నివేదికలను జిల్లా పార్టీ కార్యాలయం సీనియర్ నాయకులు తిమ్మయ్య చౌదరి జెండా ఊపి పంపించారు.

# సోషల్ మీడియాలో స్త్రీలను అవమాన పరిచే వారిపై చర్యలు తీసుకోవాలి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు భార్య మణి భువనేశ్వరిపై, కుటుంబ సభ్యులపై వ్యక్తిగతంగా వివాదాస్పదంగా కదిరి వైసిపి సోషల్ మీడియాలో కొందరు ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా, స్త్రీలను అవమాన పరిచే విధంగా పోస్టులు పెడుతున్న వారిపై చట్ట పరంగా వారి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కదిరి డిఎస్పి ఆఫీసులో కదిరి తెలుగుదేశం పార్టీ తరఫున ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ హిందూపురం పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు బాబ్జాన్ హిందూపురం పార్లమెంట్



ఉపాధ్యక్షులు మోపురిశెట్టి చంద్రశేఖర్ ,24 వ వార్డు కౌన్సిలర్ అల్ఫా ముస్తఫా, హిందూపురం పార్లమెంట్ పిసి బండారం మనోహర్ నాయుడు ,ఎక్స్ ఉమెన్ కమిషన్ మెంబెర్ పర్వీన్ భాను, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీడియా ప్రతినిధులపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి: శ్రీనివాస రెడ్డి



సీబీఐ విచారణకు హాజరుకాకుండా కుంటి సాకులు చెప్పి పారిపోతున్న అవినాష్ రెడ్డి బాగోతాన్ని కవర్ చేస్తున్న ఏబీఎన్ ప్రతినిధులపై వైసీపీ రౌడీలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని టీడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధిలపై దాడి చేసిన వైసీపీ గూండాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పత్రికా స్వేచ్ఛను హరిస్తూనే ఉన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తున్న పత్రికలపై జగన్ అక్కసు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు. దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయడంతోపాటు తక్షణమే వారిని అరెస్ట్ చేయాలన్నారు.

# పరిటాల రవీంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్



పరిటాల రవీంద్ర జ్ఞాపకార్థం, పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాప్తాడు- ధర్మవరం సూపర్ లీగ్ (ఆర్‌డిఎస్‌ఎల్) మెగా క్రికెట్ టోర్నమెంట్ ను రాప్తాడు నియోజకవర్గం, అనంతపురం రూరల్ మండలంలో పరిటాల సునీత ప్రారంభించారు. ప్రారంభ మ్యాచ్ లో పూలకుంట-కందుకూరు జట్లు పాల్గొనగా, పూలకుంట జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నారు. క్రీడాకారులకు టిఫిన్, త్రాగునీరు, మజ్జిగ, భోజన వసతులు ఏర్పాటు చేశారు. అనంతపురం రూరల్ మండలంలో 3మ్యాచ్‌లు జరుగుతాయని ఆమె తెలియజేశారు.

# అట్టహాసంగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ముగింపు కార్యక్రమం



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నేరుగా ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు శ్రీ ఆర్. జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా క్లస్టర్, యూనిట్ ఇంచార్జు గుంతకల్లు నియోజకవర్గం లోని పట్టణాలు, గ్రామాలలో తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుని సేకరించి ప్రత్యేక వాహనంలో తెలుగుదేశం పార్టీ జండా ఊపి పంపించారు. ఈ సందర్భంగా పవన్ గౌడ్ మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం విజయవంతం అవ్వడంలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్క టీడిపి నాయకులకు, కార్యకర్తలకు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్‌కు అన్ని అనుబంధ విభాగాల కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

పల్లెప్రగతిలో నా కృషికి ఆనవాళ్లు.. కానాల గ్రామంలో యువగళం పాదయాత్ర చేస్తుండగా, ఆశ్చర్యకరంగా నేను పంచాయతీరాజ్‌శాఖా మంత్రిగా వేసిన శిలాఫలకాలు కనిపించాయి. మరింత ఆసక్తి పెరిగి, ఈ పనులన్నీ పూర్తయ్యాయో లేదోనని చూశాను. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



## టీడీపీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

దేవరపల్లి మండలం యర్నగూడెం బస్టాండ్ వద్ద తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని రైతు నాయకులు దుగ్గిరాల రత్నాజీ రావు ప్రారంభించారు.
వేసవి తాపానికి గురికాకుండా ప్రయాణికులకు, బాటసారులకు మజ్జిగ, చల్లని త్రాగునీరు చలివేంద్రం ద్వారా అందిస్తున్నామని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లిన విజయభాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మే 22న పెదమిరంలో మినీ మహానాడు



ఎన్టీఆర్ శత జయంతి వేడుకలలో భాగంగా మే 22న కాళ్ళ మండలం పెదమిరంలో మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సభాస్థలి ప్రాంగణం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యేలు నిమ్మల రామానాయుడు, మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రూఆప్ చార్జీల మోపడం దారుణం: సామకోటి



సత్య సాయి జిల్లా, పుట్టపర్తి నియోజకవర్గం లో విద్యుత్ చార్జీలు పెరగడంతో, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పెంచిన విద్యుత్ ఛార్జీలను సెల్ఫీ ద్వారా చూపెడుతున్న సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ. అనంతరం మాట్లాడుతూ మొదలు, కరోనా కష్టాలతో ఉపాధి కోల్పోయి, ఆదాయం లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురై, ఇప్పుడిపుడే తెప్పరిల్లుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ట్రూఅప్ చార్జీలు భారం మోపడం దుర్మార్గమని సామకోటి ఆదినారాయణ మండి పడ్డారు. శుక్రవారం విద్యుత్ ట్రూఅప్ చార్జీల పేరిట వినియోగదారులపై రూ దాదాపు వేల కోట్ల భారం మోపడం దుర్మార్గమని ఈ ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఎనిమిది దపాలుగా విద్యుత్ చార్జీలు పెంచి కేటగిరీలు రద్దు చేసి, ప్రజలపై భారం మోపడం న్యాయమా ఇచ్చిన హామీలు విస్మరించి పదే పదే విద్యుత్ చార్జీలు పెంచడం సభమేనా ప్రజాసంఘాలు, ప్రజల నుంచి నిరసనలు రావడంతో ట్రూఅప్ చార్జీల పెంచిన ఈ ప్రభుత్వమని ప్రస్తుతం పెట్రోల్ డీజిల్ మంటగ్యాస్ వంట నూనె నిత్యవసర వస్తువుల ధరలు అకాశాన్నంటాయి. ఏపీఎస్ ఆర్టీసీ చార్జీలు, పెంచారు పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో విద్యుత్ చార్జీల పెంపును విధింపు ఉపసంహరించుకోవాలనీ గృహ అవసరాల విద్యుత్ వినియోగంపై స్లాబ్ సిస్టమ్ తొలగించి ప్రజలను ఆదుకోవాలి.

# వైఎస్సార్ ఆసరాలో ఎందుకీ వివక్షత



వైఎస్సార్ ఆసరా పథకంలో వివక్షత తగదంటూ టిడిపి నేతలు దియ్యబట్టారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట టిడిపి కార్యాలయంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నేతలు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు విడతలవారీగా అందిస్తామంటూ, వర్గాల వారీ విడదీస్తారని ఆరోపించారు. కొన్ని సంఘాలపై వివక్షత చూపుతున్నారన్నారు. ఇక ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చేస్తున్నా మంటూ వైసీపీ ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. గడపగడపకు మన ప్రభుత్వం పేరిట వైసీపీ నేతలు ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలన్నీ అందించేసా మంటూ గొప్పలు చెప్పున్నారన్నారు. డాక్రా మహిళలకు రుణమాఫీలో భాగంగా విడతల వారి ప్రభుత్వం అందిస్తామన్న నగదు నెలలు గడుస్తున్న అందరికీ అందడం లేదన్నారు. డ్వాక్రా మహిళలు ఎదురుచూపులు చూడడం తప్పడం లేదు. ప్రభుత్వం కులాలు, వర్గాలు వారీ విభజించి కొందరికి ముందుగా అందిస్తున్నారని టిడిపి నేతలు ఆరోపించారు. మరికొందరికి వెనక ఇస్తామంటూ నెలలు తరబడి కాలయాపన చేస్తున్నారన్నారు. సాయం కోసం ఎదురుచూస్తున్న మహిళలు రోజు బ్యాంకులు చుట్టూ తిరుగుతూ పడిగాపులు పడుతున్నారు. సొమ్ము ఎప్పుడు జమ అవుతుందో తెలియని పరిస్థితిలో అధికారులు ఉన్నారు. దీంతో ఏం సమాధానం చెప్పాలో తెలియక వారు తలలు పట్టుకుంటున్నారు. కొత్తపేట మండలంలో 1, 972 డ్వాక్రా గ్రూపులు ఉండగా రుణమాఫీకి అర్హులైన గ్రూపులు 1, 652 ఉన్నాయి. వీటిలో 982 గ్రూపులకు నగదు జమ కాగా, 617 గ్రూపులకు రూ. 5 కోట్ల 87 లక్షలు ఇంకా జమ కావాల్సి ఉంది. ప్రభుత్వం ఒక విడతకు సంబంధించి రుణం మాఫీని ఒకేసారి విడుదల చేయాలని టిడిపి నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీనివాసరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బూసి భాస్కరరావు, జిల్లా టిడిపి కార్యదర్శి యల్లమిల్లి జగన్మోహనరావు, కొత్తపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లి ఏసు, యూనిట్ ఇంచార్జ్ లుగనిశెట్టి వీరేష్, విళ్ళ మారుతి, బండారు వీరబాబు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# కావలి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గ్రావెల్ మాఫియా



నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రావెల్ మాఫియా పరుగులు తీస్తుందని, టిప్పర్ రూ. 7 వేలు రేటు పలుకుతుందని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆరోపించారు. ఇదేం ఖర్మ ముగింపు కార్యక్రమం సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇదేం ఖర్మలో భాగంగా నియోజకవర్గంలో గ్రామగ్రామానికి వెళ్ళడం జరిగిందని, ప్రజల నుండి సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. చాలా మంది తెలుగుదేశం సానుభూతి పరులకు పెన్షన్ ఇవ్వడం లేదని, రేషన్ కార్డులు తీసివేయడం జరిగిందన్నారు. ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుతుందని, నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. మద్య నిషేధం అని చెప్పి అధికారంలోకి వచ్చి జగన్ లిక్కర్ మాఫియాను నడిపిస్తూ, పేదల బ్రతుకులతో ఆటలు ఆడుతున్నారని విమర్శించారు. విద్యుత్ చార్జీలను పలు సార్లు పెంచి సామాన్య మధ్యతరగతికి కన్నీళ్లు తెప్పిస్తున్నదన్నారు. నిజంగా ఎమ్మెల్యే కు గ్రావెల్ తో సంబంధం లేకపోతే, నిజంగా చిత్తశుద్ధి ఉంటే గ్రావెల్ మాఫియా అరికట్టి చూపాలన్నారు. 100 అడుగుల లోతు వరకు గ్రావెల్ తవ్వేస్తున్నారని, ప్రస్తుత ఎమ్మెల్యే లాగ దోచుకొన్నవాడు ఇప్పటివరకు లేరని, సినరేజ్ ప్రభుత్వానికి కట్టకుండా తవ్వేస్తున్నారని, ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.
జగనన్న కాలనీల్లో ఇల్లు ఉన్నాయా? కట్టిన ఆ రెండు ఇంటికైనా నాణ్యత ఉందా? అని ప్రశ్నించారు. టిడ్కో ఇళ్లకు సున్నం కొట్టి, వసతులు కల్పించకుండా హంగామా చేసి, గృహప్రవేశం చేయించారన్నారు. వైసీపీని ఇళ్లకు పంపించే టైమ్ దగ్గర పడిందని, రానున్న ఎన్నికల్లో కర్ణాటక మించి ఫలితాలు ఆంధ్రాలో చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, పట్టణ ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, ఉప్పుటూరి బాలగురుస్వామి, బొట్లగుంట శ్రీహరి నాయుడు, యేగూరి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీమంత్రి



పరిటాల రవీంద్ర గారి జ్ఞాపకార్థం, పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాప్తాడు-ధర్మవరం సూపర్ లీగ్ మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం రాప్తాడు నియోజకవర్గం, అనంతపురం రూరల్ మండలంలో మాజీ మంత్రి పరిటాల సునీత ప్రారంభించారు. ప్రారంభ మ్యాచ్‌లో పూలకుంట-కందుకూరు జట్లు పాల్గొనగా, పూలకుంట జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నారు. క్రీడాకారులకు టిఫిన్, త్రాగునీరు, మజ్జిగ, భోజన వసతులు ఏర్పాటు చేశారు. ఈరోజు అనంతపురం రూరల్ మండలంలో 3మ్యాచ్ లు జరుగుతున్నాయి.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## విద్యుత్ సంక్షోభం పాపం వైసిపి సర్కార్‌దే!

రాష్ట్ర విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిన ఘనత నూటికి నూరు శాతం సీఎం జగన్ దే అనడంలో ఎటువంటి సందేహం లేదు. చంద్రబాబు ఎంతో ముందు చూపుతో సోలార్, విండ్ ,వాటితోపాటు థర్మల్ పవర్ ప్రాజెక్టులను బలోపేతం చేసి దేశంలోని విద్యుత్ ఉత్పాదనలో ఏపీని మిగులు రాష్ట్రంగా తీర్చిదిద్దారు. కానీ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక కేవలం మూడేళ్లలోనే తన అనాలోచిత, కక్ష సాధింపు నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసి ప్రజలు భరించ లేని విధంగా భారం మోపారనడంలో ఎటువంటి ఆ వాస్తవికత లేదనే చెప్పాలి. ఏ దేశంలో లేదా రాష్ట్రంలో గత ప్రభుత్వాలు కుదుర్చుకున్న ఒప్పందాలను తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు గౌరవించి కొనసాగించవలసిన బాధ్యత తీసుకుంటాయి, తీసుకోవాలి కూడా. జగన్ మాత్రం టిడిపి చేసుకున్న విద్యుత్ ఒప్పందా లను అమలు చేయకుండా రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభానికి కారకుడయ్యాడు. టిడిపి హయంలో చేసుకున్న ఒప్పందాల ప్రకారం విద్యుత్తు కొనుగోలు చేయకుండా విండ్, సోలార్ పవర్ ఉత్పత్తిని నీరుగార్చి బయట నుంచి అధిక ధరలకు విద్యుత్ కొంటూ ఆ భారాన్ని ప్రజలపై రుద్ది నా నా యాతనలకు గురి చేస్తున్నారు. జగన్ ప్రభుత్వం తమకు అన్యాయం చేస్తుందంటూ విద్యుత్ కంపెనీలు కోర్టులను ఆశ్రయించడంతో చివరికి వాటికి కూడా ప్రభుత్వం డబ్బులు చెల్లించవలసి వచ్చింది. ఆ రకంగా కూడా ప్రజలపై మరో భారం పడినట్టే భావించాలి. ఈ వ్యవహారంలో జగన్ ప్రభుత్వం ఒక యూని ట్ విద్యుత్తు కొంటే దానికి రెండుసార్లు డబ్బులు చెల్లించవలసిన పరిస్థితి దాపరిచింది. మూడేళ్లలో జగన్ రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేసి తాను చేసిన తప్పులకు ప్రజలకు శిక్ష పడేటట్టు చేశారన్న అపవాదులు ఏమాత్రం అబద్ధం కానే కాదు. హిందూజా సంస్థ చేస్తుంటే దానిని కాదని ప్రభుత్వం బయట నుంచి కొనుగోలు చేయడం మొదలుపెట్టింది. హిందూజ సంస్థ తక్కువ సరఫరా చేస్తుంటే ఎక్కువ పెట్టి బయట నుంచి ఎందుకు కొంటున్నారని ఆ సంస్థ నుంచి విద్యుత్ కొన్న, కొనక పోయిన డబ్బులు చెల్లించాల్సిందేనని కోర్టు ఆదేశించింది. భవిష్యత్తులో ఈ భారం మరింత పెరిగే అవకాశం ఉంది. మిగులు విద్యుత్ ఉన్న ఉత్పత్తి చేసేలా సంస్థలను తీర్చిదిద్దితే వాటిని కాదని కేవలం కమిషన్ల కోసం బయట నుంచి విద్యుత్ని కొనుగోలు చేస్తున్నారనడంలో సందేహం లేదు. సరైన నిల్వలు లేకుండా థర్మల్ విద్యుత్ కేంద్రాలను నిర్వీర్యం చేశారు. బొగ్గు కొనుగోళ్లలో అనేక అక్రమాలు జరుగుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి తక్కువ ధరకు విద్యుత్ లభిస్తుంటే దానిని వద్దనుకొని బహిరంగ మార్కెట్లో ఎక్కువ ధరకు విద్యుత్తును కొంటున్నారంటే దాని అర్థం ఏమిటో ప్రభుత్వ పెద్దలే చెప్పాలి. గత మూడున్నర ఏళ్లలో బహిరంగ మార్కెట్లో ఏపీ ప్రభుత్వం రూ. 12 వేల కోట్ల విలువైన విద్యుత్ ను కొనుగోలు చేసింది.ఆ భారమంతా ప్రజలపైనే పడింది. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సంస్థలను నష్టాలలోకి నెట్టేశారు. ఇవేమి అనాలోచితంగా తీసుకున్న నిర్ణయాలు కాదని దాన్ని వెనక స్వలాభం ఉందని చెప్పక తప్పదు.

## సాధికార సంక్షేమంపై దళితవాడలో 'దళితతేజం - తెలుగుదేశం' కార్యక్రమం

వైసీపీ ప్రభుత్వం గత నాలుగేళ్లు అను సరించిన దళిత వ్యతిరేక విధానాలపై, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దళితులకు జరిగిన సాధికార సంక్షేమ ప్రతీ దళితవాడలో 'దళిత తేజం-తెలుగుదేశం' కార్యక్రమం నిర్వహిస్తా మని తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎస్ రాజు తెలిపారు. ఈ మేరకు మంగళగిరి తెదేపా కేంద్ర కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ స్థాయి దళిత నాయకులు దాదాపు 100 మంది పాల్గొన్నారు. వారిని ఉద్దేశించి రాజు ప్రసంగిస్తూ 'దళిత ద్రోహి జగన్ రెడ్డి-దళిత బాంధవుడు, పేదల పెన్నిది చంద్రన్న' అనే నినాదం విస్తృతంగా దళిత వాడలకు తీసుకెళ్లటమే కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని తెలిపారు. దళిత అభ్యున్నతి, ఆర్థిక, సామాజిక ప్రగతి కోసం టిడిపి హయాంలో అమలు చేసిన భూమి కొనుగోలు పథకం, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, డా. అంబేడ్కర్ విదేశీ విద్యా పథకం లాంటి 27 సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రద్దు చేసి దళితులను వంచించారు. దశాబ్దాల నుంచి దళితులు సాగుచేసుకుంటున్న 12,000 ఎకరాల అసైన్డ్ భూములు బలవంతంగా లాక్కుని దళితులను రోడ్డునపడేశారు. నాలుగేళ్లలో 33 వేల కోట్లు ఎస్సీ, ఎస్టీ రాజ్యాంగబద్ధ నిధుల ను దారిమళ్లించారు. టిడిపి హయాం లో 4 లక్షల మంది దళిత సోదరులకు ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారు. దళిత బిడ్డలు విదేశా ల్లో విద్యనభ్యసించేందుకు తీసుకొచ్చిన అంబేడ్కర్ విదేశీ విద్యాపథకాన్ని నాలుగేళ్లపాటు అటకెక్కించి. అంబే డ్కర్ పేరు తొలగించిన జగన్ రెడ్డి విదేశీ విద్యగా మార్చి డా. అంబేడ్కర్ ను అవమాపరిచారు. నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఎస్సీలకు ఇచ్చే రుణాలపై తెలుగుదేశం పార్టీ మొదటి ఏడాది నుంచే సబ్సిడీ అమలు చేస్తే జగన్ రెడ్డి మొదటి రెండేళ్లు తొలగించి మూడవ ఏట నుంచి అమలయ్యేలా మార్చి వారి సాధికారతపై దెబ్బకొట్టా రు. వ్యవసాయ భూమి ఉండటం భవిష్యత్తుకు ఒక భరోసా. సొంత భూమి ఆత్మగౌరవాన్ని పెంచుతుంది. దళితులు ఆత్మగౌరవంతో సగర్వంగా బ్రతికేందుకు తెలుగుదేశం ప్రభుత్వం భూమి



కొనుగోలు పథకం (ల్యాండ్ పర్చేజింగ్ స్కీము) తీసుకొస్తే జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశారు. అంటరానితనం నిర్మూలనకు జస్టిస్ పున్నయ్య కమీషన్ ను 2001 లో నియమించి ఆ కమిటీ చేసిన 42 సిఫారసులు అమలు కోసం 18 జీఓలును విడుదల చేసిన దళిత బాంధవుడు చంద్రన్న, చంద్రబాబు నాయుడు హయాంలో జి.ఓ నం. 105 తీసుకొచ్చి అంటరానితనం, దళితులపై అత్యాచారాల నిరోధించాం. జి.ఓ నం.107 ద్వారా అత్యాచారాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలో జిల్లా మానిటరింగ్ కమీటీలు ఏర్పాటు చేశాం. జి.ఓ నం. 108 తో అత్యాచా రం జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను కలెక్టర్, ఎస్పీ, ఆర్డీఓ, డీఎస్పీ లు సదర్శించి సమీక్షించేలా అధికారులను దళితవాడలకు పంపాం. జి.ఓ నం.109 నేరస్తులను శిక్షించేందుకు 10 సం. అనుభవం ఉన్న న్యాయమూ ర్తులతో ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు చేశాం. జి.ఓ నం. 117 - అత్యాచార బాధితులకు నష్టపరిహారం చెల్లించడం లాంటి వాస్తవాలను దళిత ప్రజానీ కానికి చేరవేస్తాం అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపా ధ్యక్షులు కోడూరి అఖిల్, దొప్పల పూడి జ్యోతిబసు, గుడిమెట్ల దయారత్నం, ఎస్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల దాసు, బొల్లెద్దు సుశీల్ రావ్, బాపట్ల, మచిలీపట్నం, విజయవాడ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సురేష్, ఆదినా రాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌పై సినిమా తీయాల్సి వస్తే 'అవినీతి రత్న' అని పెట్టి తీస్తే బాగుంటుంది

జగన్ పై సినిమా తీయాల్సి వస్తే 'అవినీతి రత్న' అని పెట్టి తీస్తే బాగుం టుందని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పేర్కొన్నారు. మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగన్ పేదల పెన్నిధి అనిసిగ్గు, ఎగ్గు లేకుండా ప్రెస్ మీట్ లు పెట్టి వైసీపీ మంత్రులు చెప్పడం అవివేకం. వైసీపీ మంత్రులు చెప్పినట్లు జగన్ పేదల పెన్నిధి కాదు పేదల ద్రోహి. చంద్రన్నే పేదల పెన్నిధి అని ఘంటా పథకంగా చెప్పొచ్చు. జగన్‌కు సంక్షోభం తప్ప సంక్షేమం తెలియదు. జగన్ పేదల ద్రోహి అని స్వయంగా ప్రజలే అంటున్నారు. చంద్రన్న అన్నా క్యాంటీన్ లను పెడితే జగన్ వాటిరని రద్దు చేశారు. సంక్షేమాన్ని రద్దు చేసినవారు పేదల పెన్నిధి ఎలా అవుతారు? సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, చంద్రన్న బీమా లాంటి సంక్షేమ పథకాలను రద్దు చేసినవారు పేదల పెన్నిధి ఎలా అవుతారు? చంద్రన్న చరిత్రలో తొలిసారిగా మత్స్యకారులకు, చేనేతలకు, గిరిజనులకు 50 ఏళ్లకే పెన్షన్ ఇచ్చారు. చంద్రన్న హిజ్రాలకు కూడా పెన్షన్ ఇచ్చి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. ఏ ఇతర పథకం వస్తున్నా.. వృద్ధాప్య పెన్షన్ రద్దయ్యే విధంగా జగన్ ప్రభుత్వం చేసింది. చంద్రబాబునాయుడు 15 లక్షల టిడ్కో ఇళ్లు కట్టి 11 లక్షల ఇళ్లను పంపిణీ చేశారు. మిగిలిన రెండున్నర లక్షల టిడ్కో ఇళ్లను ఎన్నికల దృష్ట్యా పంచలేకపోయారు. వైసీపీ రాగానే 2లక్షల 62 వేల ఇళ్లు పంచాల్సి వుండగా పంచలేదు. ఇంతవరకు ఒక్కరికి కూడా టిడ్కో ఇంటిని ఈ ప్రభుత్వం ఇవ్వలేదు. టిడ్కో ఇళ్లను నిర్వీర్యం చేసిన ఈ ప్రభుత్వం పేదల పెన్నిధి ఎలా అవుతుంది? ఆనాడు చంద్రన్న ఇసుకను ఉచితంగా ఇచ్చారు. ప్రస్తుతం వైసీపీ నాయకులే సిండికేట్ గా ఏర్పడి ఇసుకను దోపిడీ చేస్తుంటే గోడు ఎవరికి చెప్పుకోవాలి. చంద్రన్న ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకి మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెడితే ఈ ప్రభుత్వం దాన్ని రద్దు చేసింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పుట్టే బిడ్డలకు ఆనాడు చంద్రన్న ప్రభుత్వం బేబీ కిట్స్, తల్లి, బిడ్డ ఎక్స్‌ప్రెస్ లో క్షేమంగా ఇంటికి తరలింపు కార్యక్రమాలు పెట్టిన విషయం అందరికీ తెలుసు. కమీషన్ల కోసం ఈ వైసీపీ ప్రభుత్వం ఏకంగా పేదల పథకాలను రద్దు చేశారు. బీసీలకు ఆనాడు చంద్రన్న పభుత్వం ఆదరణ పథకం ద్వారా 964 కోట్లతో 4 లక్షల మందికి పనిముట్లనిచ్చింది. కార్యాలయాలు నిర్మిస్తామని చెప్పి దళితుల అసైన్డ్



టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

భూమిని లాక్కొనే ప్రయత్నం చెస్తె ఆ దళితుడు ఏం చేయాలో పాలుపోక ఆ కుటుంబం రోడ్డున పడింది. సామాన్య ప్రజలు జగన్ వద్దకు వెళ్లే పరిస్థితి లేదు. వీల్ ఛైర్ లో సీఎంను కలవడానికి సీఎం ఇంటికి వచ్చిన సుధారాణి ఆమె కుమారులు, కుమార్తెలను పోలీసులు బలవంతంగా జీపులో తీసుకెళ్లి పోయారు. చెప్పుకోవడానికే సిగ్గుచేటు. సీఎం సొంత జిల్లాలోని పులపుత్తూరులో వరద బాధితులు సీఎం కలవడానికి ప్రయత్నిస్తే రాకుండా తాడు కట్టేశారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



విచారణ చేసిన అధికారులను బెదిరించారు. బదిలీలు చేయించారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మీడియా వాహనంపై దాడి చేసారు. దుర్మార్గంగా కెమెరాలు లాక్కెళ్లి ధ్వంసం చేసారు. ప్రజాస్వామ్యం, మీడియాపై జరిగిన దాడిమీద జగన్ రాష్ట్ర ప్రజలకు ఏం సమాధానం చెప్తారు?. – దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

## మాధవరం పాడు గ్రామంలో ఇదేం కర్మ కార్యక్రమం



రైల్వే కోడూరు మండలం సురపురాజు పల్లి, మాధవరం పాడు గ్రామ పంచాయతీల నందు మన "రాష్ట్రానికి ఇదేం కర్మ" అనే కార్యక్రమం రైల్వే కోడూరు ఇంచార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు కొమ్మా శివ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచిపెట్టారు. రచ్చబండ కార్యక్రమం పెట్టి జగన్ చేస్తున్నటువంటి మోసాలు అన్నిటిని కూడా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కావాలంటే చంద్రబాబుకు ఓటేయండి



రాష్ట్రాభివృద్ధి కావాలంటే వచ్చే సార్వత్రిక ఈ నెలలో ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా చేయాలని పార్వతిపురం టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు అరకు పార్లమెంటరీ ఎస్సీ సెల్ కార్యదర్శి గర్భాపు ఉదయభాను అన్నారు. టీడీపీ పార్టీ గురించి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి కావాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తప్పక చంద్రబాబునాన్ని ముఖ్యమంత్రి చేయాలని ప్రజలకు హితవు పలికారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వలన రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా వెనకకు మళ్ళిందని ఆయన వివరించారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాల పై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని తెలియ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను పక్కనపెట్టి రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా చేసిందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## 21న ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు



కృష్ణాజిల్లా స్థాయి ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాన్ని ఈ నెల 21వ తేదీన గన్నవరంలో నిర్వహించనున్నట్లు పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు. ఈ వేడుకలకు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన పార్టీ ముఖ్య నేతలు పాల్గొనుండగా ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న జగన్ : అచ్చెన్నాయుడు



ఎంపీ అవినాశ్‌రెడ్డి వాహనాన్ని అనుసరిస్తున్న ఏబీఎన్- ఆంధ్రజ్యోతి వాహనం, ప్రతినిధిపై ఎంపీ అవినాశ్ రెడ్డి అనుచరులు దాడి చేయడాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... పత్రికా స్వేచ్ఛను జగన్ రెడ్డి హరిస్తున్నారని మీడియా ప్రతినిధులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సీబీఐ విచారణకు హాజరుకాకుండా కుంటి సాకులు చెప్పి పారిపోతున్న అవినాష్ రెడ్డి బాగోతాన్ని కవర్ చేస్తున్న ఏబీఎన్ ప్రతినిధులపై వైసీపీ రౌడీలు దాడి చేయడం దారుణమన్నారు. విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధిలపై దాడి చేసిన వైసీపీ గూండాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పత్రికా స్వేచ్ఛను హరిస్తూనే ఉన్నారన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తున్న పత్రికలపై జగన్ రెడ్డి అక్కసు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు. దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయడంతో పాటు తక్షణమే వారిని అరెస్ట్ చేయాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

## మోపిదేవిలో తెలుగు మహిళలు ధర్నా



వైఎస్సార్ ఆసరా కింద రుణమాఫీ నిధులు చేయాలంటూ మోపిదేవిలో తెలుగు మహిళలు శుక్రవారం ధర్నా చేపట్టారు. అవనిగడ్డ నియోజకవర్గంలో 5355 గ్రూపులకు గానూ చెల్లించవలసిన 52 కోట్ల నగదులో సగం నిధులు కూడా విడుదల కాలేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆర్భాటంగా బటన్ నొక్కాడే కాని తమకు ఎలాంటి ఆసరా అందలేదని స్వయం సహాయక సంఘాల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేసారు. వెంటనే మిగిలిన అందరికీ ఆసరా సొమ్ము విడుదల చేయకుంటే జిల్లా స్థాయిలో ఆందోళన చేపడతామని తెలుగు మహిళ నేతలు హెచ్చరించారు. అనంతరం వెలుగు అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా నేతలు పాల్గొన్నారు.

## సైదు గోవర్ధన్‌ను పరామర్శించిన చింతమనేని



ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సైదు గోవర్ధన్ కొంత కాలంగా అనారోగ్యంతో హైదరాబాద్ ఓమిని హాస్పిటల్లో వైద్యం పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయనను శుక్రవారం దెందులూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కలిసి పరామర్శించారు. అలాగే ఆయనకు మెరుగైన వైద్య సౌకర్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

## సాక్షి పత్రికను బ్యాన్ చేయాలి

అసత్య ప్రచారం చేస్తున్న సాక్షి దినపత్రికను ప్రజలంతా బ్యాన్ చేయాలని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు డిమాండ్ చేశారు. చంద్రబాబు, లోకేష్‌పై అసత్య ప్రచారం ఆపకపోతే ప్రతీరోజు ఇదే విధంగా సాక్షి పత్రికను తగలబెడతామని హెచ్చరించారు. టిడిపి కేంద్ర కార్యాలయం స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది.



కంకిపాడు మండలం, దావులూరు గ్రామం నందు మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమం" నిర్వహించారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో...తారక రాముని స్ఫూర్తితో, చంద్రన్న నాయకత్వంలో నేడు ఈ నియంత పాలనపై విసుకేసి, అభివృద్ధి లేక కుంటు పడిన ఆంధ్ర రాష్ట్ర అభ్యున్నతి ఒక్క తెలుగుదేశంతోనే సాధ్యం అని చెప్తూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్థతను ప్రజలకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



వివిధ పోర్ట్‌ఫోలియోలు నిర్వహించడానికి అవకాశం ఇచ్చినందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు. గత మంత్రిత్వ శాఖకు సంబంధించిన ప్రశ్నలను అడగవద్దు. అవి ఇకపై సంబంధితమైనవి కావు.

\- కిరణ్ రిజిజు, మంత్రి

## సుప్రీంకోర్టుకు ఇద్దరు కొత్త న్యాయమూర్తులు



జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, సీనియర్ న్యాయవాది కె.వి. విశ్వనాథన్‌ల సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా శుక్రవారం ప్రమాణం చేశారు. వారిచేత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ప్రమాణం చేయించారు. ఈ ఇద్దరి ప్రమాణంతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తు సంఖ్య 34కు పూర్తిస్థాయికి చేరుకున్నట్లయింది. మే నెలలో పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులు దినేష్ మహేశ్వరి, ఎం.ఆర్. షా స్థానంలో జస్టిస్‌లు మిశ్రా, విశ్వనాథన్ నియమితులయ్యారు. న్యాయమూర్తులు జస్టిస్ కె..ఎం. జోసెఫ్, జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ వి.రామసుబ్రమణియన్ అందరూ వేసవి సెలవుల్లో జూన్‌లో పదవీ విరమణ చేయనున్నారు. జులై 2న తిరిగి తెరవబడే వరకు సుప్రీంకోర్టు విశ్రాంతి తీసుకునే ముందు శుక్రవారం చివరి పనిదినం. ముగ్గురు న్యాయమూర్తులు సంప్రదాయం ప్రకారం మొదటి కోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తితో ఉత్సవ బెంచ్‌లను పంచుకుంటారు. న్యాయమూర్తులు మిశ్రా, విశ్వనాథన్‌లు బార్ సభ్యులతో నిండిన ఆడిటోరియంలో ఫుల్ కోర్టు సమక్షంలో న్యాయమూర్తులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

## ఖాదీకుల్ పేలుడు ప్రధాన నిందితుడు భాను బాగ్ మృతి



తొమ్మిది మంది ప్రాణాలను బలిగొన్న ఖాదికుల్ బాంబు పేలుడులో ప్రధాన నిందితుడు కృష్ణపాద బాగ్ అలియాస్ భాను బాగ్ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. నిందితుడికి దాదాపు 70% కాలిన గాయాలయ్యాయి. మే 16న పేలుడు జరిగిన ప్రదేశం నుంచి పారిపోయాడు. పశ్చిమ బెంగాల్ పోలీసు క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ అతన్ని ఒడిశాలోని కటక్‌లో అరెస్టు చేసింది. నిందితుడి కుమారుడు పృథ్వీజిత్ బాగ్, పేలుడు జరిగిన ప్రదేశం నుంచి పారిపోవడానికి సహకరించిన మేనల్లుడు ఇంద్రజిత్ బాగ్‌లను కూడా అరెస్టు చేశారు. వారిని గురువారం పుర్బా మేదినీపూర్‌లోని కోర్టులో హాజరుపరచగా, ఎనిమిది రోజుల పోలీసు కస్టడీకి తరలించారు. పుర్బా మేదినీపూర్ జిల్లాలోని ఖాదికుల్ గ్రామంలో అక్రమ క్రాకర్ల తయారీ షెడ్డులో జరిగిన పేలుడులో మరణించిన వారిలో ఐదుగురు మహిళలు సహా తొమ్మిది మంది ఉన్నారు.

## పార్లమెంటు నూతన భవనం ఆరంభానికి ముహూర్తం ఖరారు

దేశ రాజధాని ఢిల్లీలో సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా అత్యాధునికంగా నిర్మించిన పార్లమెంటు నూతన భవన ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 28న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీనిని ప్రారంభించనున్నారు. పార్లమెంటు కొత్త భవనాన్ని ఆరంభించాల్సిందిగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా గురువారం ప్రధానిని ఆహ్వానించారు. ఈ విషయాన్ని లోక్‌సభ సచివాలయం వెల్లడించింది. నూతన పార్లమెంటు భవనంలోని లోక్‌సభ ఛాంబర్‌లో 888 మంది, రాజ్యసభ ఛాంబర్‌లో 300 మంది సౌకర్యవంతంగా ఆశీనులు కావొచ్చని తెలిపింది. పార్లమెంటు సంయుక్త సమావేశం జరిగితే లోక్‌సభ ఛాంబర్‌లోనే 1280 మంది సభ్యులు కూర్చోవచ్చని వివరించింది. కొత్త భవనాన్ని రికార్డు సమయంలో నాణ్యంగా నిర్మించారని పేర్కొంది. డిసెంబరు 10, 2020లో పార్లమెంటు నూతన భవన నిర్మాణానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. 96 సంవత్సరాల వయసు గల ప్రస్తుత పార్లమెంటు భవన నిర్మాణం 1927లో పూర్తయింది.

# నేను రాను, నా ప్రతినిధి వస్తారు

### సిద్ధరామయ్యకు 'చెయ్యి'స్తున్న మమత



కర్ణాటక సీఎంగా కాంగ్రెస్ నాయకుడు సిద్ధరామయ్య ప్రమాణ స్వీకారోత్సవానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ హాజరుకావడం లేదని, ఆ కార్యక్రమానికి పార్టీ నేత కకోలి ఘోష్ దస్తీదార్‌ను నియమించారని తృణమూల్ కాంగ్రెస్ నేత ఒకరు తెలిపారు. శనివారం బెంగళూరులో జరిగే కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నుంచి మమతకు ఆహ్వానం అందింది. శనివారం రేపు ప్రమాణ స్వీకారానికి మమతా బెనర్జీని వ్యక్తిగతంగా ఆహ్వానించాలని కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న సిద్ధరామయ్య, ఇతర సహచరులు పిలుపునిచ్చారు. ఇందుకు ఆమె తన శుభాకాంక్షలు తెలియజేశారు. సిద్ధరామయ్య ప్రమాణ స్వీకార కార్యక్రమానికి టీఎంసీ చీఫ్ హాజరు కావడం ప్రతిపక్షాల ఐక్యతకు కీలకంగా పరిగణనలోకి వస్తుంది. ముఖ్యంగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ బలంగా ఉన్న చోట ఆమె పార్టీ మద్దతు ఇస్తుందని ఆమె ఇటీవల ప్రకటించారు. 224 స్థానాలున్న కర్ణాటక అసెంబ్లీకి మే 10న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 135 స్థానాల్లో విజయం సాధించగా, అధికార బీజేపీ 66 స్థానాలను కైవసం చేసుకుంది.

# ప్రపంచ సమస్యలపై సమిష్టి కృషి

### ప్రధాని నరేంద్ర మోదీ సలహా మూడు దేశాల పర్యటన



ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను ఉమ్మడిగా పరిష్కరించుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సలహా యిచ్చారు. ఈ విషయాన్ని తాను జపాన్‌లో జరిగే జీ7 దేశాల అధినేతలు, ఇతర భాగస్వాములకు చెబుతానన్నారు. మూడు దేశాల పర్యటనకు ఆయన శుక్రవారం బయల్దేరారు. మోదీ జపాన్, పపువా న్యూగినియా, ఆస్ట్రేలియా దేశాల్లో పర్యటిస్తారు. ఆయన శుక్రవారం బయల్దేరే ముందు ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో, మోదీ జీ7 సదస్సుకు హాజరవుతారని తెలిపింది. జపాన్ ప్రధాన మంత్రి ఫుమియో కిషిద ఆహ్వానం మేరకు ఆయన ఈ సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సు జపాన్ అధ్యక్షతన జరుగుతోంది. మోదీ, కిషిద ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని పేర్కొంది. కిషిద మన దేశంలో మార్చిలో పర్యటించిన విషయాన్ని ఇక్కడ గుర్తు చేసుకోవడం అవసరం. జీ20 సదస్సుకు ఈ సంవత్సరం మన దేశం అధ్యక్షత వహిస్తోందని, అందువల్ల జీ7 సదస్సులో తాను పాల్గొనడం చాలా ముఖ్యమైనదని మోదీ తెలిపారు. జీ7 దేశాల అధినేతలతోనూ, ఈ సదస్సులో పాల్గొనే ఇతర దేశాల అధినేతలతోనూ తాను తన అభిప్రాయాలను పంచుకుంటానని చెప్పారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటిని పరిష్కరించడానికి సమష్టిగా కృషి చేయవలసిన అవసరం గురించి తన అభిప్రాయాలను వారికి తెలియజేస్తానన్నారు. జపాన్‌లోని హిరోషిమాలో మే 19 నుంచి 21 వరకు జరిగే జీ7 సదస్సుకు హాజరయ్యే కొందరు నేతలతో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. మూడు ఔట్‌రీచ్ సెషన్స్ జరుగుతాయి. ఆహారం, ఆరోగ్యం, అభివృద్ధి, స్త్రీ-పురుష సమానత్వంపై ఒక సెషన్ జరుగుతుంది. వాతావరణం, ఇంధనం, పర్యావరణంపై మరొక సెషన్ జరుగుతుంది. మూడో సెషన్ శాంతియుత, సుస్థిర, సౌభాగ్యవంతమైన ప్రపంచం గురించి జరుగుతుంది. జపాన్ ఆహ్వానించిన ఎనిమిది దేశాల్లో భారత్ ఒకటి. ఈ సెషన్స్‌లో మోదీ మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మోదీ జపాన్ నుంచి పపువా న్యూగినియా వెళ్తారు. పోర్ట్ మోర్స్‌బైలో ఇండియా-పసిఫిక్ దీవుల సహకార వేదిక మూడో సదస్సుకు పపువా న్యూగినియా ప్రధాన మంత్రి జేమ్స్ మరపేతో కలిసి సహ ఆతిథ్యం ఇస్తారు. భారత దేశ ప్రధాన మంత్రి పపువా న్యూగినియాలో పర్యటించడం ఇదే తొలిసారి. పసిఫిక్ దీవుల దేశాలు 14 ఉన్నాయని, ఈ అన్ని దేశాలు ఈ ముఖ్యమైన సదస్సుకు హాజరయ్యేందుకు అంగీకరించడం సంతోషమని మోదీ తెలిపారు. 2014లో ఫిజీలో తాను పర్యటించినపుడు ఎఫ్ఐపీఐసీని ప్రారంభించినట్లు తెలిపారు. మనల్ని కలిపే అంశాలపై ఈ దేశాల నేతలతో మాట్లాడటానికి తాను ఆత్రుతగా ఎదురు చూస్తున్నానని చెప్పారు. వాతావరణ మార్పులు, సుస్థిర అభివృద్ధి, సామర్థ్య నిర్మాణం, శిక్షణ, ఆరోగ్యం, సంక్షేమం, మౌలిక సదుపాయాలు, ఆర్థికాభివృద్ధి వంటి అంశాలపై చర్చించేందుకు తానెంతో ఆతృతతో ఎదురు చూస్తున్నట్లు పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ ద్వైపాక్షిక చర్చల కోసం మోదీని ఆహ్వానించారు. మోదీ పపువా న్యూ గినియా నుంచి ఆస్ట్రేలియా వెళ్తారు. భారత్-ఆస్ట్రేలియా వార్షిక సమావేశం న్యూఢిల్లీలో మార్చిలో జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును పరిశీలించేందుకు ప్రస్తుత మోదీ పర్యటన ఉపయోగపడుతుంది.

ప్రపంచం

చైతన్యరథం

https://www.telugudesam.org/



"పాకిస్థాన్ ముక్కచెక్కలయ్యే ప్రమాదంలోకి జారిపోతోంది. గతంలో తూర్పు పాకిస్థాన్‌లో ఏర్పడిన విచ్ఛిన్నకర పరిస్థితి పునరావృతమయ్యే అవకాశం ఉంది. పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీపైకి సైన్యాన్ని ఉసిగొల్పాలని పాలక సంకీర్ణం కుట్ర పన్నుతోంది. - ఇమ్రాన్ ఖాన్, మాజీ ప్రధానమంత్రి

# సునామీ ప్రళయం!

### పసిఫిక్‌కు హెచ్చరిక
### 7.7 తీవ్రతతో భూకంపం




న్యూ కలెడోనియాకు ఆగ్నేయంగా పసిఫిక్ మహాసముద్రంలో 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపం తరువాత సునామీ హెచ్చరికలు వచ్చాయని అత్యవసర పర్యవేక్షణ సంస్థలు తెలిపాయి. భూకంపం 37కిమీ (23 మైళ్లు) పరిధిలో గుర్తించారని యుఎస్ జియోలాజికల్ సర్వీస్ శుక్రవారం తెలిపింది. పసిఫిక్ అంతటా ఉన్న దేశాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది. భారీ భూకంపంతో వణికిపోయిన సోలమన్ దీవులకు మాత్రం సునామీ ఉండదని యుఎస్ జియోలాజికల్ సర్వీస్ అంచనావేస్తోంది. వనాటులో శక్తిమంతమైన భూకంపం సంభవించిన తర్వాత సునామీ హెచ్చరికను ఉపసంహరించుకున్నారు. తూర్పు ఫిలిప్పీన్స్‌లో భూకంపం సంభవించిన తర్వాత సునామీ హెచ్చరిక జారీచేశారు. ప్రాథమిక భూకంప పారామితుల ఆధారంగా, భూకంప కేంద్రం నుంచి 1,000 కి.మీ (620 మైళ్ళు) లోపు తీరాలకు ప్రమాదకర సునామీ అలలు సాధ్యమేనని పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం (పీటీడబ్ల్యుసీ) ఒక బులెటిన్‌లో తెలిపింది. వనౌటుకు అలల కంటే 10 అడుగులు)ఎత్తులో అలలు ఎగసిపడే అవకాశం ఉందని. తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీటీడబ్ల్యుసీ పేర్కొంది. ఫిజీ, న్యూ కలెడోనియా, కిరిబాటి, న్యూజిలాండ్‌లకు చిన్న అలలు వచ్చే అవకాశం ఉందని కేంద్రం తెలిపింది. వనాటు వాతావరణ శాస్త్రం, భౌగోళిక ప్రమాదాల విభాగం అటువంటి తీవ్రతతో కూడిన భూకంపం 1-3 మీటర్ల (3-10 అడుగులు) విధ్వంసక సునామీ తరంగాలు వనాటు తీరప్రాంతాలను తాకగలదని అంచనా వేస్తున్నారు. వనాటు జాతీయ విపత్తు నిర్వహణ కార్యాలయం సమాచార బులెటిన్ హెచ్చరిక ప్రకారం తీర ప్రాంతాల నుంచి ఎత్తైన ప్రాంతాలకు తక్షణ తరలింపు-తో సహా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించింది. ఆస్ట్రేలియా బ్యూరో ఆఫ మెటీయోరాలజీ ఆస్ట్రేలియా ప్రధాన భూభాగానికి ఎటువంటి సునామీ ముప్పు లేదని. అయితే లార్డ్ హెూవ్ ద్వీపం సిడ్నీకి ఈశాన్యంగా టాస్మాన్ సముద్రంలో 780 కిమీ (421 నాటికల్ మైళ్ళు) దూరంలో ముప్పు హెచ్చరికలో ఉంది.

## బఖ్ముట్‌లో కైవ్ ముందడుగు, మాస్కో మందగమనం

బఖ్ముట్‌లో ఉక్రెయిన్ దళాలు పురోగమిస్తుండగా, రష్యా తిరోగమనం పడుతున్నాయి. ఇన్స్టిట్యూట్ ఫర్ ది స్టడీ ఆఫ్ వార్ ఉక్రెయిన్ దళాలు వ్యూహాత్మక చొరవ చూపిస్తున్నాయని. బఖ్ముట్ ప్రతిదాడుల్లో బఖ్మూట్‌లో భూమిని పొందాయని చెప్పారు. కింగ్ డానిలో పేరుతో '24 ప్రత్యేక మెకనైజ్డ్ బ్రిగేడ్‌కు చెందిన యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ యూనిట్‌లోని ఉక్రెయిన్ సైనికులు, ఉక్రెయిన్‌లోని డోనెట్స్క్ ప్రాంతంలో ఒక అజ్ఞాత ప్రదేశంలో స్థానం సంపాదించడానికి ప్రయత్నిస్తున్నారు. ఉక్రెయిన్ మిలిటరీ, రష్యాకిరాయి వాగ్నెర్ దళాలు బఖ్ముట్‌లో మరింత వెనక్కి తగ్గాల్సివచ్చింది. శిథిలమైన తూర్పు నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లో గురువారం రష్యా దాడులను తిప్పికొట్టామని. కొన్ని ప్రదేశాల్లో కిలోమీటర్ (దాదాపు 3,300 అడుగులు) వరకు ముందడుగులు వేశామని ఉక్రెయిన్ తెలిపింది.



బఖ్ముట్‌పై రష్యా దాడికి నాయకత్వం వహిస్తున్న వాగ్నర్ గ్రూప్ అధిపతి, తన దళాలు కూడా నగరంలోని కొన్ని ప్రాంతాల్లో 400 మీటర్ల (1,300 అడుగుల కంటే ఎక్కువ) వరకు ముందుకు సాగాయని చెప్పారు.

## ఏడేళ్ల కిడ్నాప్ నుంచి విముక్తి



టెర్రర్ గ్రూప్ అల్-ఖైదా చేత కిడ్నాప్ తర్వాత పశ్చిమ ఆఫ్రికాలో ఏడేళ్లు బందిఖానాలో గడిపిన ఆస్ట్రేలియన్ వ్యక్తి, మనుగడ కోసం గొప్ప పోరాటం తర్వాత విడుదలయ్యాడు. విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ మాట్లాడుతూ, 88 ఏళ్ల కెన్ ఇలియట్ క్షేమంగా ఉన్నారని, 2016లో బుర్కినా ఫాసోలో పట్టుబడిన తర్వాత బతికి ఉన్నందుకు అతని ధైర్యాన్ని ప్రశంసించారు. పశ్చిమ ఆఫ్రికాలో బందీగా ఉన్న ఏడేళ్ల తర్వాత డాక్టర్ కెన్ ఇలియట్ విముక్తి పొందారు. ఇలియట్, భార్య జోసెలిన్ 43 సంవత్సరాలుగా ఉత్తర బుర్కినా ఫాసోలోని జిబో అనే పట్టణంలో 120 పడకల ఆసుపత్రిని నడుపుతున్నారు. అల్-ఖైదా తీవ్రవాదులు వారి ఇంటిపై దాడి చేసి, వారిని తెలియని ప్రదేశానికి అపహరించారు. జోసెలిన్ ఇలియట్ మూడు వారాల తర్వాత విడుదలయ్యారు. అయితే ఆమె భర్త ఆ ప్రాంతంలోని 2 మిలియన్ల ప్రజలకు ఏకైక సర్జన్, నిర్బంధంలో ఉన్నాడు. ఆస్ట్రేలియన్ ప్రభుత్వం డాక్టర్ ఇలియట్ విడుదల కోసం అవిశ్రాంతంగా కృషి చేసిందని వాంగ్ ఒక ప్రకటనలో తెలిపారు. కెన్, భార్య జోస్లిన్ ఇద్దరూ 1972లో చిన్న ఆఫ్రికన్ దేశానికి వెళ్లినప్పటి నుంచి తమ మెడికేర్ అర్హతలను పునరుద్ధరించుకోవడానికి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఆస్ట్రేలియాకు తిరిగి రావడం ద్వారా బుర్కినా ఫాసో పట్ల తమ నిబద్ధతను ప్రదర్శించిన క్రైస్తవులు.

## కత్తితో దాడి తర్వాత తొలిసారి రష్దీ ప్రత్యక్షం



ముంబైలో జన్మించిన రచయిత గత సంవత్సరం ఇక్కడ జరిగిన ఒక సాహిత్య కార్యక్రమంలో కత్తి దాడిలో తీవ్రంగా గాయపడిన తర్వాత మొదటిసారిగా బహిరంగంగా కనిపించిన సల్మాన్ రష్దీని పెన్ సెంటెనరీ కరేజ్ అవార్డుతో సత్కరించారు. 75 ఏళ్ల రష్దీ గురువారం రాత్రి మాన్‌హాటన్‌లోని అమెరికన్ మ్యూజియం ఆఫ్ నేచురల్ హిస్టరీలో న్యూయార్క్ నగరంలో జరిగిన 2023 లిటరరీ గాలాకు హాజరయ్యారు. వ్యక్తిగతంగా అవార్డును స్వీకరించిన రష్దీని పెన్ అమెరికా సత్కరించింది. గత ఏడాది ఆగస్టులో వెస్టన్ న్యూయార్క్‌లోని చౌటౌక్వా ఇన్‌స్టిట్యూషన్‌లో జరిగిన ఒక సాహిత్య కార్యక్రమంలో రష్దీని పరిచయం చేస్తున్నప్పుడు స్టేజ్‌పై లెబనీస్‌కి చెందిన 24 ఏళ్ల న్యూజెర్సీ నివాసి కత్తితో పొడిచాడు.

## జి-7కు ఉక్రెయిన్ హాజరు!



కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, యుకె, యుఎస్ నాయకులను స్వాగతిస్తూ శుక్రవారం నుంచి ఆదివారం వరకు జపాన్ ప్రధాన మంత్రి ఫుమియో కిషిడా స్వస్థలమైన హిరోషిమాలో జి-7 సమ్మిట్‌ను నిర్వహిస్తున్నారు. 1945లో నగరంపై అణుబాంబు విసిరినప్పుడు మరణించిన వేలాది మంది వ్యక్తుల కోసం హిరోషిమా శాంతి స్మారక ఉద్యానవనం సందర్శించిన నాయకులకు, అధికారులకు కిషిడా స్వాగతించడంతో శుక్రవారం ఉదయం ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ ఆదివారం గ్రూప్ ఆఫ్ సెవెన్ సమ్మిట్‌లో వ్యక్తిగతంగా చేరనున్నారని ఒక ఉన్నత అధికారి ధ్రువీకరించారు. రష్యాపై దాడికి సంబంధించి కొత్త ఆంక్షలను ఆవిష్కరించేందుకు నాయకులు సిద్ధంగా ఉన్నందున జెలెన్స్కీ దెబ్బతిన్న తన దేశం నుంచి సమావేశానికి హాజరు కానున్నారు.

## ఆర్మీ చట్టమా? లేక దేశ ప్రవాసమా?

### ఇమ్రాన్ ముందున్న సవాల్!

పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆర్మీ యాక్ట్ ఆరోపణలను ఎదుర్కోవడం, జైలుకు వెళ్లడం లేదా లండన్‌లో ప్రవాసంలోకి వెళ్లడం వంటివి ఎంపిక చేసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఆర్మీ చట్టం కింద కొన్ని కేసులతో సహా పలు కేసులు ఎదుర్కొంటున్న ఖాన్, ఈ ఆఫర్‌పై తన పార్టీ నేతలతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. ఆఫర్‌ను అంగీకరించడానికి గడువు తేదీ తెలియదు.

## క్వీన్ ఎలిజబెత్ అంత్యక్రియల ఖర్చు 162 మిలియన్ పౌండ్లు

క్వీన్ ఎలిజబెత్ 2 అంత్యక్రియలు గత సంవత్సరం బ్రిటన్ ప్రభుత్వానికి 162 మిలియన్ పౌండ్లు (సుమారు %వి%200 మిలియన్లు) ఖర్చు అయినట్లు ట్రెజరీ గురువారం వెల్లడించింది. సెప్టెంబరు 19న జరిగిన దివంగత చక్రవర్తికి ప్రభుత్వ అంత్యక్రియలు 1965లో మాజీ ప్రధానమంత్రి విన్‌స్టన్ చర్చిల్ తర్వాత యుకెలో తొలిసారిగా జరిగాయి. ప్రపంచ నాయకులు, ప్రముఖులు హాజరైన ఈ సందర్భంగా, రాణి 70 సంవత్సరాల సింహాసనంపై సెప్టెంబర్ 8న 96 సంవత్సరాల వయస్సులో మరణించిన తర్వాత 10 రోజుల జాతీయ సంతాపాన్ని అనుసరించింది. పార్లమెంటుకు రాతపూర్వక ప్రకటనలో భాగంగా ఖర్చులు గురువారం ప్రచురితమయ్యాయి.

మొక్కల చుట్టూ వేర్ల దగ్గర మట్టిని ఏదైనా పదార్థంతో కప్పి పెట్టడాన్ని మల్చింగ్ అంటారు. ఎండు గడ్డి, ఎండిన ఆకులు, ఊక, వరి, రంపపుపొట్టును ఉపయోగించి సహజసిద్ధమైన విధానంతో కూడా మల్చింగ్ చేస్తారు.



# ఆకులకు అడ్డుకట్ట వేస్తే అధిక దిగుబడులు

సువాసన అందించే పూలలో ముందుగా గుర్తుకు వచ్చే పువ్వు మల్లె. అలంకారానికే కాకుండా ఔషధాలకు కూడా ఉపయోగపడతాయి. అందుకే ఈ పువ్వులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. మల్లె తోటల్లో మొగ్గలు, పూత ఎక్కువ వచ్చేందుకు ఆకుల పెరుగుదలకు అడ్డుకట్ట వేయాలి. ఇందుకోసం నవంబర్ నెల నుంచే మొక్కలన్నీ ఆకులు రాల్చేలా ప్రత్యేక యాజమాన్య పద్ధతులు పాటించాలి. మొదటగా తోటలకు నీరు పెట్టడం నిలిపేయాలి. కొమ్మలన్నిటినీ దగ్గరికి చేర్చి.. తాడుతో గట్టిగా కట్టేయాలి. దీంతో ఆకులు తొందరగా రాలిపోతాయి. లీటర్ నీటిలో 3 గ్రా. పెంటాక్లోరోఫినాల్ లేదా పొటాషియం అయోడైడ్‌ను కలిపి మొక్కలపై పిచికారీ చేయాలి. దీనివల్ల ఆకులన్నీ రాలిపోతాయి. ఇలా ఆకుల పెరుగుదలను నిలిపేయడం వల్ల.. మల్లె తోటల్లో దిగుబడిని మరింతగా పెంచుకోవచ్చు.





తెలుసుకుందాం..

## హైడ్రోపోనిక్స్ వ్యవసాయం అంటే ఏమిటి?

హైడ్రోపోనిక్స్ వ్యవసాయం అంటే కేవలం నీరు, ద్రవరూపంలో ఉన్న సూక్ష్మ పోషకాలను పంపిణీ చేసేందుకు ట్యాంకర్, పైపులతో కూడిన నిర్మాణ స్వరూపం ద్వారా సాగు చేయడం. హైడ్రోపోనిక్స్ వ్యవసాయం అనేది విదేశాల్లో బాగా పాపులర్ అయింది. ఇప్పుడిప్పుడే ఈ నూతన వ్యవసాయ పద్ధతి ఇండియాలోకి అడుగుపెడుతోంది. ఈ పద్ధతిలో వ్యవసాయం చేయాలంటే మట్టి అవసరం లేదు. నీరు కూడా చాలా తక్కువ. ఇక క్రిమిసంహారక మందుల ఖర్చు కూడా ఎక్కువ ఉండదు. కొబ్బరి పీచుతో తయారుచేసిన కోకోపిట్‌ను ట్రేలలో పరిచి అందులో విత్తనాలు వేస్తారు. ట్రేలను నీళ్లతో తడిపితే చాలు. ఇక మొలకలు వచ్చి తర్వాత డ్రిప్ పద్ధతిలో నేరుగ వేళ్లకే సాగునీరు అందిస్తారు. ఇక మొక్కలు పెరగడానికి అవసరమయ్యే నత్రజని, క్యాల్షియం, జింక్, ఐరన్ వంటివన్నీ డ్రిప్ ద్వారా అందిస్తారు.

హెల్ప్‌డెస్క్

## అరటిలో నులి పురుగు, పేనుబంక నివారణ చర్యలు

అరటిని నాటే సమయంలో కార్బోఫ్యూరాన్ 3G లేదా ఫోరేట్ 10G ఏ10 గ్రా/ వాడాలి. లేదా 250-400 గ్రాముల వేపపిండిని వేయాలి. పేనుబంక ద్వారా అనేక వైరస్‌లు తోటని నాశనం చేస్తాయి. బంచీ టాప్ వైరస్‌కి వాహకంగా ఉంటుంది. ఇవి రసాన్ని పీల్చి మొక్కల నాశనానికి కారణం అవుతాయి. అధిక తేమ శాతం వేడి తాకిడికి అనుకూలంగా ఉంటుంది. పేనుబంక ఎక్కువగా ఆకుల దిగువ భాగాన ఉంటాయి. 10-15 రోజుల వ్యవధిలో మోనోక్రోటోఫాస్ (0.05%) లేదా మలాథియాన్ (0.1%) పిచికారీ చేయడం వలన పేనుబంకని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు. ఇది పునరావృతం కాకుండా నిరోధించడానికి ఫోరేట్ ఏ 1.0 కిలో/హెక్టారు మొక్కలపై కాకుండా నేలలో వేసుకోవాలి.

# తక్కువ భూమిలో ఎక్కువ లాభం పొందండి

రైతుల్లో కొద్దిపాటి భూమిలో ఎక్కువ లాభం ఎలా పొందాలనే ఆలోచనతో ఉండాలి. తక్కువ భూమి ఉంది కదా అని నిరాశ చెందకూడదు. మీరు సాగుచేసే ప్రతి పంట ఎంతోకొంత ఆదాయాన్ని తెచ్చిపెడుతుంది. ఈ క్రమంలోనే నర్సరీ మొదలుపెట్టి తక్కువ భూమిలో కూడా ఎక్కువ లాభాలు పొందవచ్చు. ప్రస్తుతం ఎక్కువ భూమి ఉన్న రైతులు మామిడి, జామ, బత్తాయి, డ్రాగన్, సపోటా వంటి తోటలు సాగు చేస్తున్నారు. సాగుదారులు బయటి ప్రదేశాల నుంచి మొక్కలను దిగుమతి చేసుకుంటారు. కాబట్టి మీరే స్థానికంగా నాణ్యమైన మొక్కలను పెంచగలిగితే మీ వద్దనే వారు కొనుగోలు చేస్తారు. దీంతో స్థానికంగా మీరు కూడా మంచి లాభాలు పొందవచ్చు. మీవద్దకు రైతు రావాలంటే వారు ఏ రకమైన మొక్కలను పెంచాలనుకుంటున్నారో అంచనా వేయాలి. ఆ తరువాత ఇదివరకే నర్సరీలు చేపట్టిన వారి వద్దకు వెళ్లి, వారి అనుభవాలు తెలుసుకున్న తరువాతనే నర్సరీలను ప్రారంభించండి.

